కర్నూలు । నంద్యాల

వార్త

23 జనవరి , 2025 గురువారం పేజీలు 4

# కార్యకర్తలకు అండగా ఉంటా ; ఎమ్మెల్యే విరూపాక్షి

- మెదేహాల్‌లో దేవర ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**హాలహర్వి, జనవరి22, ప్రభాతవార్త;**
కార్యకర్తలకు అండగా ఉంటానని ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మెదేహాల్ గ్రామంలో శ్రీ దేవమ్మ, మారెమ్మవ్వల దేవర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఉత్సవాలకు ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్షి హాజరయ్యారు. అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్సీపీ కార్యకర్తలపై టీడీపీ నాయకులు దాడులు చేస్తూ దౌర్జన్యాలకు పాల్పడితే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యారని ఆరోపించారు. ఎన్నికల్లో సూపర్ సిక్స్ పథకాల్లో మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం తదితర హామీలు ఇచ్చి సీఎం చంద్రబాబునాయుడు ప్రజలను మోసం చేశారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల్లో విశ్వాసం కోల్పోయిందన్నారు. వైఎస్సార్సీపీ కార్యకర్తల జోలికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. కార్యకర్తలు ఎవరూ అధైర్యపడొద్దని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు. ఆయన వెంట వైఎస్సార్సీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, వైఎస్సార్సీపీ నాయకురాలు శశికళ, మాజీ ఎంపీటీసీ తిమ్మప్ప, వైఎస్సార్సీపీ నాయకులు వీరేషప్ప, యల్లప్ప, బజారప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఘోరరోడ్డు.. ప్రమాదం..!



- ప్రమాదంలో వేదపాఠశాల విధ్యార్థులు మృతి
- ముగ్గురు విధ్యార్థులు,ఓ డ్రైవర్ నలుగురు మృత్యువాత
- మంత్రాలయంలో నెలకొన్న విషాధ ఛాయలు
- తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన చంద్రబాబు,జగన్,ఎంఎల్‌ఏ
- విధ్యార్థులు కుటుంబాలను ఆదుకుంటామన్న ప్రభుత్వం

**ప్రతినిత్యం వేదాలతో గడిపే విధ్యార్థులు, సంస్కృత విద్యలో పట్టాపొందాలనే ఉద్దేశంతో చిన్నవయసులోనే ఆ విధ్యార్థులు వేదపాఠశాలలో చేరారు. ఆధ్యాత్మిక జీవితంలో ఎన్నో ఉన్నత శిఖరాలు చేరాలని ఆ విధ్యార్థుల తల్లిదండ్రుల ఆకాంక్షతో మంత్రాలయంలోని సంస్కృత విద్యాపీఠంలో చేర్పించారు. అయితే మంగళవారం జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో ఆ విధ్యార్థులు తమ విలువైన ప్రాణాలు కోల్పోయారు. ముగ్గురు సంస్కృత పాఠశాల విధ్యార్థులతో పాటు వాహనం డ్రైవర్ మొత్తం నలుగురు మృత్యువాత పడ్డారు.దీంతో పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో తీవ్ర విషాధ ఛాయలు అలుముకున్నాయి. వివరాల మేరకు..**

**మంత్రాలయం, జనవరి 22, ప్రభాతవార్త:**
మంత్రాయంలోని శ్రీమఠం కర్ణాటకలోని హంపిలోఉన్న శ్రీనరహరి తీర్థుల బృందావనంలో మంత్రాలయం శ్రీమఠం ఆధ్వర్యంలో పూజలు చేసుకోచ్చని కర్ణాటక కోర్టు కొద్దిరోజుల క్రితం తీర్పు వెలువరించింది. ఇందులో మంత్రాలయం భక్తులు,శ్రీమఠం సిబ్బంది సంబరాలు చేసుకోవాలని అందరూ మంత్రాలయం నుండి హంపికి బయలు దేరారు.ఇందులో భాగంగా ఓవాహనంలో మొత్తం 12 మందితో రాత్రి సమయంలో బయలుదేరారు. అయితే కర్ణాటకలోని సింధ నూరు వద్ద వాహనం వెళు తుండగా వాహనం టైరు పంక్చరై వాహనం బోల్తా పడింది. ఇందులో ప్రయాణి స్తున్న వేదపాఠశాల విద్యా ర్థులు అభిలాష్, హైవదన, సుజయీంద్ర(20)డ్రైవర్ శివ(20) మొత్తం నలుగరు...







• వివరాలు 2లో

# నకిలీ విత్తనాలకు అడ్డాగా.. నంద్యాల..!

- మొన్న నేషనల్ సీడ్స్ ఎం కృష్ణాపురంలో నకిలీ వేరుశనగ
- నేడు పాండురంగాపురంలో విజయలక్ష్మి సీడ్స్ నకిలీ మొక్కజొన్న
- కంటి తుడుపు చర్యలుగా వ్యవసాయ అధికారుల పరిశీలిన
- లబోదిబో అంటున్న రైతులు





**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లా అంటేనే నకిలీలకు అడ్డాగా మారిందని చెప్పవచ్చు.. అక్కడ అన్నీ నకిలీలు ప్రత్యక్షం అవుతున్నాయి. దీనికి అడ్డ అదుపు లేకుండా పోయింది. నంద్యాల అంటేనే వ్యవసాయం కు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ఇక్కడి నూతన వంగడాలను ఉత్పత్తి చేయడంలో దేశంలోనే ఎంతో ఘనత సాధించింది అని చెప్పవచ్చు. అలాంటి నంద్యాల నకిలీ విత్తనాల బెడద రైతులను పట్టిపీడిస్తుంది. మొన్న ఎం కృష్ణాపురం నకిలీ వేరుశనగ విత్తనాలు.. నేడు మొక్కజొన్న విత్తనాలు నకిలీవిగా తేలడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే నంద్యాల జిల్లా నూతన వంగడాలను సృష్టించిన ఘనత ఉంది. అలాంటి ఘనత రాను రాను మసిబారుతుంది. ఇక్కడ నకిలీ విత్తనాలతో ఒక ప్రముఖ వ్యక్తి కోట్లు గడించారు. అలాగే ఇక్కడి ఎన్నో సీడ్స్ కంపెనీలు వెలిశాయి. పండించిన పంటలు దేశంలోనే ఎంతో పేరు ప్రఖ్యాతలు సాధించిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి నంద్యాల ఇటీవల నకిలీ విత్తనాల బెడదతో రైతులు నిలువునా కృంగిపోతున్నారు. ఎం కృష్ణాపురంలో నేషనల్ సీడ్స్ కంపెనీ అందించిన వేరుశనగ విత్తనాలు సాగు చేయగా అవి నకిలీవి అని తెలియదని రైతులు ఆ కార్యక్రమం వద్ద ధర్నా చేపట్టారు.ఆ కంపెనీకి తాళం వేసి బయట ధర్నా చేపట్టారు. అది మరువకముందే బుధవారం నంద్యాల మండలం లోని పాండురంగాపురం లో మొక్కజొన్న నకిలీ విత్తనాలు అంటూ రైతులు లబోదిబో అంటూ వ్యవసాయ అధికారులను సంప్రదించారు. ఈ పాండురంగాపురం కోనసీమ తర్వాత ఆదర్శ గ్రామం అనే పేరు గడిస్తోంది.. అలాంటి గ్రామాల్లో 400 ఎకరాలు మొక్కజొన్న పంటను రైతులు సాగు చేశారు. అయితే కంకులు వచ్చేసరిగా పూర్తిగా నకిలీవి అని తేలిందని రైతులు అంటున్నారు. ఈ విత్తనాలను ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న విజయలక్ష్మి సీడ్స్ నందు కొనుగోలు చేశామని రైతులు అంటున్నారు. పంట సాగు చేసిన పిదప చాలాసేపు పెరగడం సంతోషాన్నిచ్చిందని కానీ తీరా కంకులు చూస్తే నకిలీవి అని తెలిసి రైతులు ఆపోయారు.. సీఎం హెచ్ 165 రకం కొనుగోలు చేశామని రైతులు చెప్పారు. వందల ఎకరాలు సాగు చేసి 10 క్వింటాలు కూడా దిగుబడి రాలేదని వాపోయారు. ఈ విషయంపై కూడా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తున్నామని చెప్పారు. ఇలాంటి కంపెనీలు ధన దాహానికి పాల్పడుతున్నారని ఈ కంపెనీ నుండి నష్టపరిహారము అందించాలని రైతులు కోరారు. అలా కాకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు ఆందోళనను చేపడతామని రైతులు అంటున్నారు. అయితే అధికారులు అక్కడికి వెళ్లి తనిఖీ చేసి కేవలము 6 ఎకరాలు మాత్రమే శాంపిల్ చేశారు. ఇది కేవలం అధికారుల పర్యవేక్షణ లోపమే అని ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసిన ఇక్కడి నకిలీదారులపై చర్యలు లేవని రైతులు అంటున్నారు. దీంతో నంద్యాలలో ఇదే చగా నకిలీ విత్తనాలు అమ్ముతున్నారు. దీనికి అడ్డుకట్ట వేయడానికి అధికారులు ముందుకు వస్తారా లేక ఇలాగే రైతులు ప్రతి ఏటా నకిలీలతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిందేనా .. అని రైతులు వాపోతున్నారు.

# బనగానపల్లెలో.. యథేచ్ఛగా రేషన్ దందా..!



**బనగానపల్లె నియోజకవర్గం పరిధిలో గల బనగానపల్లె, కోవెలకుంట్ల, అవుకు, కొలిమిగుండ్ల, సంజామల మండలాల్లో అక్రమంగా రేషన్ వ్యాపారం యథేచ్ఛగా కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంతేకాకుండా అక్రమ రేషన్ బియ్యానికి బనగానపల్లె నియోజకవర్గం నిలయంగా మారిందన్న ఆరోపణలు లేకపోలేదు. వివరాల్లోకి వెళితే..**

**బనగానపల్లెరూరల్, జనవరి22, ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని పలువురు వ్యాపారస్తులు రేషన్ బియ్యాన్ని ఆయా గ్రామాల్లోని ఇళ్ల వద్ద కొని బేతంచెర్లకు చెందిన కొందరు పెద్ద వ్యాపారస్తులకు విక్రయిస్తుంటారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే వారి వాహనాల్లో ఒక్కొక్క వ్యాపారి దగ్గర నుంచి 10-50 బియ్యం ప్యాకెట్ల రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి బేతంచెర్లకు తరలిస్తుంటారు. అవి మొత్తం ఒక లోడ్‌గా తయారయ్యాక లారీల ద్వారా కర్ణాటక, తుమ్మకూరు, మద్రాస్, నెల్లూరు వంటి సుదూర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఏది ఏమైనా సంబంధిత అధికారులు దీనిపై దృష్టిసారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

**తహసీల్దార్ వివరణ :** ఈ విషయమై బనగానపల్లె తహసీల్దార్ నారాయణ రెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరేందుకు ఫోన్ చేయగా ఆయన ఫోన్ లిఫ్ట్ చేయలేదు.

**సీఐ వివరణ :** ఈ విషయమై బనగానపల్లె రూరల్ సీఐ మంజునాథరెడ్డిని ప్రభాతవార్త వివరణ కోరగా కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ఈ విషయం తమ దృష్టికి వచ్చిందని ఎలాంటి సమయాల్లోనైనా సదరు రేషన్ వాహనాలు పట్టుబడితే వారి పై చర్యలు తీసుకుని ప్రైవేట్ కేసులు నమోదు చేస్తామని ఆయన తెలిపారు.

## ఆక్రమణలు విద్యుత్ కనెక్షన్ తొలగింపు



**బనగానపల్లె, జనవరి22, ప్రభాతవార్త:**
బనగానపల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని ఆక్రమణలు, అనధికార నిర్మాణాలకు విద్యుత్ కనెక్షన్ తొలగించినట్లు గ్రామ పంచాయతీ ఈవో మరియు ఈవోపీఆర్డీ బొమ్మరెడ్డి సతీష్ కుమార్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల మేరకు బనగానపల్లె పట్టణంలోని గ్రామ పంచాయతీ పరిధి సర్వే నంబర్ 163/1 గ్రామ కంఠం అయినందున షాదిఖానా వద్ద ఉన్న బంకులకు మరియు ఇతర వ్యాపారాల ఆక్రమణలు మరియు అనధికార నిర్మాణాలను గుర్తించినందున మరియు మండల తహసీల్దార్ బత్తుల నారాయణరెడ్డి ఇచ్చిన ఆక్రమణదారుల వివరాల మేరకు విద్యుత్ సప్లయ్ మరియు మీటర్ కనెక్షన్లు తొలగించడమైందని ఈవోఆర్డీ బొమ్మిరెడ్డి సతీష్ కుమార్‌రెడ్డి తెలిపారు.

# విజిబుల్ పోలీసింగ్ అవసరం

: కర్నూల్లో రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు






**కర్నూలు, జనవరి 22, ప్రభాతవార్త :**
విజిబుల్ పోలీసింగ్ ఉండాలని, నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేరాలను అరికట్టాలని కర్నూలు జిల్లా పోలీసు యంత్రాంగానికి సూచించడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు తెలిపారు. బుధవారం ఉదయం డిజిపి తిరుమలరావు కర్నూలు జిల్లాకు వచ్చారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియం దగ్గర పోలీసుల నుండి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం వ్యాస్ ఆడిటోరియం ఎదుట మొక్కలను నాటారు. పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. సైబర్ నేరాలను కట్టడి చేయాలన్నారు. చిన్న పిల్లలు, మహిళల పై జరిగే లైంగిక నేరాలను అరికట్టాలన్నారు. పోలీసు బృందాలు ఏర్పాటు చేసి నేరాలను చేధించాలన్నారు. విస్తృతంగా టెక్నాలజీ వినియోగించాలన్నారు.సిఐలకు డిఎస్పీలుగా త్వరలో పదోన్నతులు కల్పిస్తామని తెలిపారు. అనంతరం డిజిపిని కర్నూలు రేంజ్ డిఐజి, కర్నూలు జిల్లా ఎస్పీ శాలువతో సన్మానించి, నటరాజ విగ్రహ జ్ఞాపికను అందజేశారు. డిజిపి మీడియా తో మాట్లాడుతూ.. ఎఎస్పీ ట్రైనీగా కర్నూలు జిల్లాలో పని చేశానన్నారు. ఎఎస్పీ ట్రైనీగా పని చేసిన విషయాలను, జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం జరిగిందన్నారు. నేరాలు అరికట్టడం , శాంతిభద్రతల పరిరక్షణ విషయాల గురించి జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష చేయడం జరిగిందన్నారు. కర్నూలు జిల్లా పోలీసుల పనితీరు సంతృప్తికరంగా ఉందన్నారు. కర్నూలు ఎస్పీగా పని చేస్తున్న బిందు మాధవ్ కాకినాడ కు బదిలీ కావడం జరిగిందన్నారు. ఆయనతో కూడా మాట్లడం జరిగిందన్నారు. కొత్తగా జరుగుతున్న నేరాల పట్ల, క్రైమ్ రివ్యూ విషయంలో టెక్నాలజీ వాడుకోవాలనే విషయాలను కేసులు త్వరితగతిన పురోగతి సాధించాలని జిల్లా పోలీసు అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ డిఐజి డాక్టర్ కోయ ప్రవీణ్, కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాధవ్, హోంగార్డు కమాండెంట్ సదరన్ రీజియన్ ఎం. మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, డిఎస్పీలు బాబు ప్రసాద్, వెంకట్రామయ్య, ఉపేంద్రబాబు, హేమలత, భాస్కర్ రావు, ట్రైనీ డిఎస్పీ ఉష శ్రీ, సిఐలు , ఆర్ ఐలు ఉన్నారు.

# అమ్మకానికి (ఆయా) పోస్టులు..!

**" ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని పట్టణ, మండల పరిధిలోని అంగన్‌వాడీ సహాయకుల( ఆయా) పోస్టుల భర్తీ వ్యవహారంలోకి అక్రమార్కులు చొరబడ్డారు. దళారుల రంగప్రవేశం చేసి అమాయక నిరుద్యోగ అభ్యర్థినులను మాయ మాటలతో బురిడీ కొట్టిస్తున్నట్లు సమాచారం. దీంతో అన్ని అర్హతలు ఉన్న అభ్యర్థులు కూడా చోటా నేతతో ముందస్తు ఒప్పందం చేసుకొని రూ.లక్షలు చెల్లించడానికి కూడా వెనకడుగు వేయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. అన్ని అర్హతలు ఉన్నాయి..పోస్టు వస్తుందన్న విశ్వాసం ఉన్న అభ్యర్థులు సైతం ఎలాగైనా ఉద్యోగం సంపాదించాలని చోటా నేత మాయలో పడి డబ్బులు సమర్పించుకుంటున్నట్లు సమచారం. అంగన్‌వాడీ పోస్టులను అమ్మకానికి పెట్టిన చోటా నాయకుడు ఫలానా గ్రామానికి, పట్టణానికి చెందిన పోస్టులు, ఫలానా వారికే ఇవ్వాలని జిల్లా అధికారులకు ఒత్తిళ్లు పెంచుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థినీలు చోటా నేత ఇంటికి క్యూ కట్టినట్లు సమాచారం."**

- ఒక్కో పోస్టుకు లక్షల రూపాయలు డిమాండ్..?
- చోటా నేత ఇంటికి క్యూ కట్టిన దరఖాస్తుదారులు
- స్టాఫ్ నర్సుపోస్టులకు పైరవీలు
- పారదర్శకమా..? రాజకీయమా..?



• వివరాలు 2లో

**ఎమ్మిగనూరు క్రైం, జనవరి 22 ప్రభాతవార్త:**
- ఆయా పోస్టులకు నోటీఫికేషన్..!
ఎమ్మిగనూరు ఐసిడిఎస్ పరిధిలో 12 ఆయా పోస్టులకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఐసిడిఎస్ అధికారిణి శఫరున్నీష బేగం ఓ ప్రకటనలో తెలిపారు. జనవరి 20వ తేది నుండి 28 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. విద్యా అర్హత కనీసం 7వ తరగతి పాసై ఉండాలి. ఎమ్మిగనూరు కటికె వీధి (ఈడబ్ల్యూఎస్), తేరుబజారు (ఈడబ్ల్యూఎస్), లింగాపురం రామయ్య కొట్టాల (ఎస్టీ), ఎస్.నాగలాపురం (ఎస్టీ), టీఎస్ కుళ్ళూరు 1(ఓసి), టీఎస్ కుళ్లూరు2(ఎస్టీ) హలహర్వి2(ఓసి), నందవరం 6(బీసిఏ), టీ సోమలగూడురు 3(ఓసి), పుట్టపాశం1(ఎస్టీ), హెచ్ కైరవాడి 1(బిసి బి), ముగతి 1 (బిసి బి)లకు రిజర్వేషన్ ఉన్నట్లు తెలిపారు.
- స్టాఫ్ నర్సు పోస్టులకు పైరవీలు..!
వైద్య,ఆరోగ్యశాఖ ప్రాంతీయ కార్యాలయ పరిధిలో స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీ ప్రక్రీయ అధికారులకు తలనొప్పిగా మారినట్లు సమాచారం. స్టాఫ్ నర్సు పోస్టులకు డిమాండ్ ఎక్కువగా ఉండడంతో ఎలాగైనా పోస్టు దక్కించుకునేందుకు కొంతమంది అభ్యర్థులు పైరవీలకు తెరతీశారు. ప్రజా ప్రతినిధులు, మంత్రులు, ఎంపీల సీఫారసు లేఖలతో అధికారులను కలుస్తున్నట్లు తెలుస్తోంది. మరి కొందరు నేరుగా ప్రజాప్రతినిధుల పేర్లతో చోటా నాయకులతో ఫోన్లు చేయిస్తున్నట్లు సమాచారం. కొంతమంది అభ్యర్థులు సిఫారుసు లేఖ కోసం చోటా నేత ఇంటి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిఫారుసు లేఖను అడ్డుపెట్టుకొని లక్షల రూపాయలు స్టాఫ్ నర్సు పోస్టు కోసం రేటు కట్టి వసూళ్లు చేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తొలుత కొంత మొత్తం చెల్లిస్తే చాలని, పోస్టు వచ్చిన తరువాత మిగిలిన మొత్తం ఇవ్వాలని అభ్యర్థులను ఆశపెడుతున్నట్లు సమాచారం. ఇటువంటి మోసాలపై అ ప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికారులు హెచ్చరిస్తున్నారు.

**- ఒక్కో పోస్టుకు లక్షల డిమాండ్..?**
అంగన్వాడీ పోస్టుల భర్తికి నోటిఫికేషన్ జారీ అయిన రెండు రోజుల్లోనే ఆశావహులు చోటా నేత చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక్కో పోస్టుకు లక్షల రూపాయలు డిమాండ్ చేస్తూ ఉద్యోగం వచ్చేలా చేస్తామని హామీ ఇస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 12 అంగన్‌వాడీ ఆయా పోస్టుల భర్తికి లక్షల్లో ముడుపులు సమర్పించుకోవడం ఏమిటా..? అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**-పారదర్శకమా..?రాజకీయమా..?**
అంగన్‌వాడీ పోస్టుల భర్తి పారదర్శకంగా జరుగుతుందా..? రాజకీయ పైరవీలకు తలొగ్గి భర్తీ చేస్తారా.? అన్న దానిపైనే...

# విద్యార్థినులపై లైంగిక వేదింపులకు పాల్పడ్డ.. ఉపాధ్యాయునికి దేహశుద్ధి

- అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రోడ్డెక్కిన ప్రజా సంఘాలు
- కీచక ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేసిన డిఇవో
- నిందితునిపై ఫోక్సో కింద కేసు నమోదు



**కోడుమూరు,జనవరి 22, ప్రభాతవార్త ః**
కోడుమూరు మండలం వెంకటగిరి గ్రామంలోని బుధవారం ప్రాథమిక పాఠశాలల్లోని ఉపాధ్యాయుడు లక్ష్మన్న విద్యార్థినుల పట్ల లైంగిక వేదింపులకు గురిచేయడంతో విద్యార్థినుల తల్లీదండ్రులు, గ్రామస్థులంతా ఏకమై ఆ ఉపాధ్యాయునిపై దేహశుద్ధి చేసి పాఠశాల గదిలో బందించారు. వెంటనే ఈ విషయాన్ని స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్థుల ఫిర్యాదు మేరకు వెంటనే వెంకటగిరి గ్రామానికి చేరుకున్న పోలీసులు పాఠశాల తరగతి గదిలో బందించిన ఉపాధ్యాయుడు లక్ష్మన్నను అదుపులోకి తీసుకొని కోడుమూరు పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. అంతే గాక ఈ విషయంపై మండల విద్యాధికారి తైమూర్ భాష అక్కడికి వచ్చి టీచర్ చేష్టలపై విచారణ చేపట్టారు.

**లైంగిక వేదింపులపై ఉపాధ్యాయుడు లక్ష్మన్న సస్పెండ్ ః**
చక్కగా విద్యార్థులకు విద్యా బుద్దులు చెప్పాల్సిన అద్యాపకుడు వారి పట్ల వెకిలి చేష్టలు చేయడంపై విచారణ చేపట్టిన విద్యాధికారుల ఫిర్యాదుతో జిల్లా విద్యాశాఖ అధికారి శ్యాముల్ పాల్ సస్పెండ్ చేశారు.

**రోడ్డెక్కిన ప్రజా సంఘాలు ః** విద్యార్థినుల పట్ల లైంగిక చర్యలకు పాల్పడ్డ కీచక టీచర్‌పై తక్షణ మే చర్యలు తీసుకోవాలని కోరుతూ స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర సిపిఐ,సిపిఎం,ఎమ్మార్పీఎస్,విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున్న ధర్నా చేశారు. ఈ ధర్నాలో ఆందోళన కారులంతా విద్యార్థులపై అసభ్యకరంగా ప్రవర్తించే అద్యాపకున్ని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కాలంలో విద్యార్థినులపై లైంగిక వేదింపులు అధికమయ్యావని, ఇలాంటి వాటిపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని, అంతే గాక ఇలాంటి చర్యలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా చూడాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు రంగస్వామి,వామపక్షాల నాయకులు రాజు,గఫూర్‌మియా య,ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంద్రయ్య,నాగేష్,రాజు తదితరులు పాల్గొన్నారు.



# ఘోరరోడ్డు.. ప్రమాదం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

అక్కడికక్కడే మృతిచెందారు. ఇందులో అభిలాష్,హైవదన కర్ణాటక ప్రాంతానికి చెందిన విధ్యార్థులు కాగా సుజయీంద్ర మాత్రం మంత్రాలయంకు చెందిన కృష్ణాచారి.జానకిల కుమారుడిగా గుర్తించారు. అదేవిధంగా డ్రైవర్ శివకూడా మంత్రాలయంకు చెందిన సోమన్న,కాశమ్మల కుమారుడుగా తెలుసుకున్నారు.ఐదుమందికి గాయాల య్యాయి.ఇందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. ఒకే ప్రమాదంలో నలుగురు మృతి చెందడంతో మంత్రాలయంలో తీవ్ర విషాధ చాయలు అలుముకున్నాయి.ఈ ప్రమాదంపట్ల సిఎం చంద్రబాబు,ప్రతిపక్షనేత జగన్ మంత్రాయలం ఎంఎల్ఏ వై.బాలనాగిరెడ్డి,టిడిపి ఇంఛార్జ్ రాఘవేంద్రరెడ్డి తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ప్రమాదంలో మృతి చెందిన విధ్యార్థుల కుటుంబాలను ప్రభుత్వం తరుపున అదుకుంటామని ప్రభుత్వం ప్రకటించింది.

# అమ్మకానికి (ఆయా) పోస్టులు..!

**(మొదటి పేజీ తరువాయి ) :**

ప్రస్తుతం చర్చ మొదలైంది. ఇంతకాలం నియామకాల నోటిఫికేషన్ కోసం అభ్యర్థులు ఎదురుచూస్తూ వచ్చారు. ఇప్పుడు ఆ పని ముగిసింది. దరఖాస్తు చేసుకున్నారు. ఈ అభ్యర్థులందరూ నియామకాల ప్రక్రియపైనే దృష్టి సారించారు. పోస్టులకు పోటీ కూడా అధికంగా ఉంది. పైగా ఈ పోస్టుల ఎంపికపై చోటా నాయకుడు ఒత్తిళ్లు కూడా అధికంగానే ఉన్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాంటప్పుడు ఆశావహుల్లో తమకు దక్కుతుందో..?లేదోనన్న ఆందోళన మొదలైంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారు. ఈ పరిస్థితుల్లో అధికారులు నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా అర్హులైన వారికి అవకాశం కల్పిస్తారా..? రాజకీయ నేతలు చెప్పిన వారికే పోస్టులు కట్టబెడతారో వేచిచూడాల్సిందే మరి. – **ఇంటర్వ్యూలో ఎంపికైన వారికే పోస్టు..**

శఫరున్నీష బేగం (ఐసిడిఎస్ అధికారిణి ఎమ్మిగనూరు)ఎమ్మిగనూరు పరిధిలోని అంగన్‌వాడీ పోస్టుల భర్తీ పారదర్శకంగా జరుగుతుందా..? రాజకీయ పైరవీలకు తలొగ్గి భర్తీ చేస్తారా.? అన్న ఆపోహలు వద్దు. అంగన్‌వాడీ ఆయా పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులు ఏలాంటి ఆపోహలు పెట్టుకొకుండా దళారులను నమ్మి మోసపోవద్దు. అంగన్‌వాడీ ఆయా పోస్టు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థినులు జిల్లా అధికారుల కమిటీ ఇంటర్వ్యూలో ఎంపికైన వారికే పోస్టు కేటాయించడం జరుగుతుంది. ఇతరులు చెప్పే మాయ మాటలు నమ్మి డబ్బులు ఇచ్చి మోసపోవద్దు.

# శ్రీశైలంలో బోర్‌వెల్‌ను ప్రారంబించిన ఏమ్మేల్య బుడ్డా



**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి22,ప్రభాతవార్త:** శ్రీశైల మల్లన్న దర్శనార్థమై వచ్చే భక్తుల సౌకర్యార్థం క్షేత్రపరిదిలో అయా ప్రాంతాల్లో బోర్‌వెల్స్‌ను శ్రీశైలం నియేజ కవర్గంఏమ్మేల్య బుడ్డారాజశేఖర్‌రెడ్డి బుదువారంనాడు ప్రారంబించారు.భక్తుల రద్ది సమయంలో ముఖ్యంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, ఉగాది మహోత్స వవాలలో ఈ బోరుబావులు ఎంతోగానో ఉపయేగపడుచున్నాయి. కార్యక్రమానికి ముందుగా సంప్రదాయబద్దంగా పూజాదికాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓఎం. శ్రీనివాసరావు, ఈఈ మురళీకృష్ణ,నీటి సరఫర విభాగం సహయ ఇంజనీరు రాజేశ్వరరావు,సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న ఏమ్మేల్య బుడ్డా

**శ్రీశైలంప్రాజెక్టు,జనవరి22,ప్రభాతవార్త:** శ్రీశైలం నియేజకవర్గం ఏమ్మేల్య బుడ్డా రాజశేఖర్‌రెడ్డి మల్లన్న దర్శనార్థమై బుదువారంనాడు శ్రీశైలంకు చేరుకున్నారు.ఆయనకు ఆలయ రాజగోపురం వద్ద ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.అనంతరం అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా అర్చకస్వాములు తీర్థ ప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ శ్రీస్వామివార్ల శేషవస్త్రములతో సత్కరించి లడ్డు ప్రసాదములు అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

# తడిచెత్త సంపద కేంద్రాన్ని పూర్తిస్థాయిగా పనిచేసేవిధంగా చూడండి

**చాగలమర్రి, జనవరి 22, ప్రభాతవార్త:** తడిచెత్త పొడి చెత్త నుండి సంపద సృష్టించే కేంద్రాలన్ని మార్చి 31లోపు పూర్తిస్థాయిలో పనిచేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయితీ కార్యర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని జిల్లా కలెక్టరు అదేశాల మేరకు ఎస్‌డబ్ల్యుపిసి, ఓడిఎఫ్ ఐఎస్‌హెచ్‌ఎల్‌ఎస్ సిఎస్‌సి నిర్వహణపై కార్యదర్శులతో, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. 18 గ్రామ పంచాయితీలను ఓడిఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దాలని దీనికి పంచాయితీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు బాధ్యతగా తీసుకొని పనిచేయాలన్నారు. అలాగే తడిచెత్త పొడి చెత్త నుండి పూర్తిస్థాయిలో సంపద తయారుచేసేవిధంగా కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. వచ్చే వేసవిని దృష్టిలోవుంచుకొని నీటి ఎద్దడి తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో ఈఓపిఆర్డీ తహసిర్ వుశేన్, ఆడబ్ల్యుఎస్ ఏఈ, కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు పాల్గొన్నారు.

# కుష్టువ్యాధిపై అవగాహన సదస్సు

**ఉయ్యలవాడ, జనవరి 22, ప్రభాతవార్త:** ఉయ్యలవాడ మండల పరిధిలో ఉన్నటువంటి మాయలూరు గ్రామంలోని ప్రభుత్వాసుపత్రి డాక్టర్ కెనడి బుధవారం కుష్టువ్యాధిపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుష్టువ్యాది చాపకింద నీరులా విస్తరిస్తుంది. ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో కొత్తకేసులు నమోదు కావడం అందోళన కలిగిస్తుందని ఆయన అన్నారు. కానీ ఈవ్యాధిపై ప్రత్యేకంగా శ్రద్దమాపిస్తు ఉండడం చేత తగ్గుముఖం పట్టిందన్నారు. ఈకార్యక్రమాన్ని జనవరి 22 నుంచి ఫిబ్రవరి 21 వరకు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. మాయలూరు గ్రామంలో చిన్న చిన్న వ్యాధి సమస్యలు తప్పా వేరే ఎటువంటి సమస్యలు లేవన్నారు. ప్రతిఒక్కరు సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని అందుకు తగు చర్యలు డాక్టర్లను సంప్రదించి తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల 9వ తరగతి విద్యార్థులు

**రుద్రవరం, జనవరి 22, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర్‌రావు అధ్యక్షతన అగ్రికల్చర్ ట్రైనర్ జ్యోతిప్రియ ఆధ్వర్యంలో 9వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయ బృందం అందరు కలిసి బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్ పిడి శ్రీనివాసులు, ఉపాధ్యాయ బృందం సునీత, విద్యార్థిని విద్యార్థులు వరినాట్లు వేశారు. వివరాల్లోకి వెళ్లితే 9వతరగతి విద్యార్థులకు బుధవారం క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు. ఈమేరకు మండలకేంద్రంలోన తువ్వపల్లి గ్రామంలో విద్యార్థులు క్షేత్రస్థాయిలో పంటల నిర్వహణ గురించి పరిశీలన చేశారు మొదటగా వరిపొలంలో నాట్లువేసే విధానం వరి సాగులో ఉపయోగించే పద్దతులు ఎరువుల వినియోగంపై విద్యార్థులు అసక్తిగా రైతులను అడిగి తెలుసుకున్నారు. ఏవిధంగా నాట్లు వేస్తారో ఎలా పంటలు పండిస్తారో అనేదానిపై అవగాహన చేసుకోవడం, అలాగే వరితోపాటు రైతులు సాగుచేసే ఇతర పంటల గురించి పుస్తకంలో చదవడం కన్నా క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం బాగుందని విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ప్రతివిద్యార్థి క్షేత్రస్థాయిలో పంటల సాగు గురించి తెలుసుకోవడం ద్వారా అటు విద్యలో ఇటు వ్యవసాయంలో మంచి అవగాహన వస్తుందని అలాగే రైతులు పడే శ్రమ ఏమిటో అర్థం అవుతుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన హామిలు అమలుచేయాలి

**కర్నూలు విద్య, జనవరి 22, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం రాకముందు ఎన్నికల్లో ఇచ్చిన హామిలను తుంగలో కి తొక్కుతుందని ఆ హామిల అమలుకై ఉద్యమించాలని పిడిఎస్‌యు జాతీయ నాయకులు అజాద్ పిలుపునిచ్చారు. అనంతరం కర్నూలు నగరంలో పిడిఎస్‌యు జిల్లా సమావేశం జరిగింది. ఈసందర్భంగా ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించలేదు. పెండింగ్‌లో ఉన్న 3580 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయకుండా కేవలం ప్రకటనలకు పరిమితం అవుతుందన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఒక్కొక్క విద్యార్థికి రూ.18 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు గాలికివదిలేశారన్నారు. తక్షణమే తల్లికి వందనం అమలు చేయాలన్నారు. ఈకార్యక్రమలో పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు రాజేష్, టియుసిఐ నాయకులు తిరుపాల్, రైతుకూలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదానికి గురైన విద్యార్థులు మృతి చెందడం బాధకరం

**కర్నూలు విద్య, జనవరి 22, ప్రభాతవార్త:** కర్నాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కర్నూలు జిల్లా మంత్రాలయం వేదపాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు డ్రైవర్ మృతిచెందడం తీవ్ర దిగ్భాంతికి గురిచేసింది. కర్నూటకలోని హంపి క్షేత్ర పర్యటనకు వెళ్లిన వారి వాహనం సింధనూరు సమీపంలో ప్రమాదానికి గురై విద్యార్థులు మరణించడం బాధకరం. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అన్నివిధాల అండగా ఉండాలని వారి కుటుంబ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ బ్రహ్మణ సంక్షేమ సమాఖ్య తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

# దోమలు బాబోయ్....

**–చీకటిపడితే చాలు దోమలబెడద**

**రుద్రవరం, జనవరి 22, ప్రభాతవార్త:** ఏకాలానికి ఆ కాలపు పనులు అన్న పెద్దల మాటలకు విరుద్దంగా నేడు సమాజంలో జరుగుతుంది. నాటి చలికాలంలో దోమ తన రెక్కలను పోగొట్టుకొని మరణించడం అందరికి తెలిసిన విషయమే. ఎండాకాలంలో అయితే వేడి దాటికి దోమ ఉండదనే విషయం అందరికి తెలిసిందే. వీటికి విరుద్దంగా ప్రకృతి వైపరిత్యం వాతావరణంలో తేడో మనకు తెలియదు గానీ ప్రజలను ఎండాకాలం, వానాకాలం, చలికాలం ఏ కాలాల్లోనైనా మిమ్ములను వదలం అన్నట్లు దోమలు ప్రజలు పీక్కుతింటున్నాయి. రుద్రవరం మండలం కేంద్రంతో పాటు అయా గ్రామాల్లో అన్ని గ్రామాల ప్రజల రక్తాన్ని దోమలు పీల్చేస్తున్నాయి. చీకటిపడితే చాలు హడలిపోవాల్సిందేనని అయాగ్రామాల్లోని ప్రజలు అందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లోని అంతర్గత వీధుల పరిస్థితి దేవుడెరుగు. కనీసం గ్రామంలోని ప్రధాన రహదారుల్లో కూడ దోమలు పీక్కుతింటున్నాయి. పగలుపూట బడులు, గుడులు, ప్రభుత్వ అధికారుల కార్యాలయంలోని అధికారులను వదలకుండా పీక్కుతింటున్నాయంటున్నారు అధికారులు. ఇలాగో కోట్లాది దోమలు రోజు రోజుకు వృద్ధి చెందుతూ గ్రామ ప్రజలను పీక్కుతింటూ ప్రజలు విష జ్వరాలకు గురికాకముందే అధికారులు అప్రమత్తమయి ప్రజలను దోమలబారిన పడకుండా తగినచర్యలు తీసుకోవాలని అయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఎల్ఐసీలో తక్షణమే నూతన నియామకాలు చేపట్టాలి

**– యూనియన్ ప్రధాన కార్యదర్శి రవిబాబు**

**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త:** ఎల్ఐసీ యాజమాన్యం ప్రకటించిన మేరకే భర్తీ చేయని 2,700 మంది అసిస్టెంట్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, క్లాస్ 4 నూతన నియామకాలు చాలాకాలంగా జరగడం లేదని, తక్షనమే ఈ క్యాడర్లలో రిక్రూట్‌మెంట్ చేపట్టాలని ఎల్ఐసీ ఉద్యోగుల సంఘం ఆదోని బ్రాంచి ప్రధాన కార్యదర్శి పి.ఎస్.రవిబాబు డిమాండ్ చేశారు. బ్రాంచి అధ్యక్షుడు హెచ్.ప్రకాష్ ఆధ్వర్యంలో దేశవ్యాప్త పిలుపు మేరకు జరిగిన నిరసన కార్యక్రమంలో రవిబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల్లోనే 5,400 మంది సిబ్బంది సంఖ్య తగ్గిందని, రాబోయే రెండు, మూడు సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో సిబ్బంది రిటైర్ అవుతారన్నారు. ఈ నేపథ్యంలో క్లాస్ 3, 4 కేడర్లలో తక్షనమే రిక్రూట్‌మెంట్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఎల్ఐసీలో 86 శాతం మంది సిబ్బందికి ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) ప్రాతినిధ్యం వహిస్తోందన్నారు. అంతర్జాతీయ కార్మిక సంఘం నిబంధనల మేరకు తమ సంఘానికి గుర్తింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాబోయే కాలంలో నూతన నియామకాల కోసం తమ సంఘానికి గుర్తింపు కోసం సమ్మెకైనా సిద్ధమన్నారు. ఈ నిరసన ప్రదర్శనలో యూనియన్ నాయకులు ధర్మరాజు నంజు, లత, రాజశేఖర్, ప్రతాప్‌నాయుడు, నాగరాజు, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడిగా డా.పి.దస్తగిరిరెడ్డి

**నంద్యాల టెక్కె, 22 జనవరి, ప్రభాతవార్త:** నంద్యాల పారా స్పోర్ట్స్ సంఘం గౌరవాధ్యక్షుడిగా గురురాఘవేంద్ర విద్యాసంస్థల ఛైర్మెన్ డాక్టర్.పెద్దిరెడ్డి దస్తగిరిరెడ్డిని ఎన్నుకున్నట్లు సంఘం అధ్యక్షులు డా.జి.రవికృష్ణ ప్రకటించారు. నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యాలయంలో బుధవారం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ జి.రవికృష్ణ, ఎంపీవీ.రమణయ్యలు మాట్లాడుతూ నేడు జరిగిన కార్యవర్గ సమావేశంలో గౌరవాధ్యక్షుడిగా డా.పి.దస్తగిరిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని దివ్యాంగుల క్రీడలు, సంక్షేమానికి తన వంతు సహకారం అందిస్తానని దస్తగిరిరెడ్డి ప్రకటించారని తెలిపారు. ఈనెల 25వ తేది శనివారం ఎన్జీఓ కాలనీలోని శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల మైదానంలో దివ్యాంగులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. 100, 200, 400, 800, 1500 మీటర్ల పరుగు పందెం, లాంగ్‌జంప్, హైజంప్, షాట్‌పుట్, డిస్కస్ త్రో, జావెలిన్, త్రోబాల్ అంశాలల్లో పోటీలు ఉంటాయని తెలిపారు. శారీరక, మానసిక, కంటిచూపు, మరుగుజ్జు దివ్యాంగులతోపాటు వివిధ వైకల్య కేటగిరిలలో క్రీడలు నిర్వహించి ఈనెల 30వ తేది గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నంద్యాల తరుపున పాల్గొనే క్రీడాకారులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల దివ్యాంగ క్రీడాకారులు శనివారం ఉదయం 10గంటలకు పోటీలు నిర్వహించే ప్రాంతానికి చేరుకోవాలని కోరారు.

# ట్యాక్స్ కట్టకపోతే జరిమాన తప్పదు



**రుద్రవరం, జనవరి 22, ప్రభాతవార్త:** మండలంలోని నర్సాపురం మెట్ట, ముత్తులూరు మెట్ట బుధవారం నంద్యాల ఆర్టీఓ రవిశంకర్ పలు వాహనాలను తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు టాక్సు కట్టకపోతే జరిమాన తప్పదని ఆయన అన్నారు. ఈతనిఖీల్లో రోడ్డు ట్యాక్సు మరియు ఇతర ట్యాక్సులు కట్టని 7 వాహనాలకు రూ.90 వేలు జరిమాన విధించినట్లు తెలిపారు.

# 11 మందిపై కేసు నమోదు - ఎస్ఐ వరప్రసాద్

**–రూ.43,400 నగదు, 10 మోటార్‌సైకిళ్లు, రెండు పందెం కోళ్ల స్వాధీనం**

రుద్రవరం, జనవరి 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని హరినగరం గ్రామం సమీపంలో కోడిపందెం అడుతున్న 11 మందిని అరెస్టు చేసి కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ వరప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన తెలిపిన వివరాల మేరకు హరినగరం సమీపంలో కోడిపందెములు అదుతున్నారన్న సమాచారం మేరకు సిబ్బందితో దాడిచేశామన్నారు. ఇందులో భాగంగా రుద్రవరం, గోవిందపల్లి, బాచెపల్లె, ఆళ్లగడ్డ, రామచంద్రాపురం, శుద్దపల్లె గ్రామాలకు చెందిన 11 మంది కోడి పందెములు అడుతుండగా వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ.43,400లు, పది మోటార్‌సైకిళ్లు, రెండు పందెం కోళ్లు స్వాధీనం చేసుకొని వీరిపై కేసు నమోదుచేయడం జరిగిందని తెలిపారు.

# సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండండి



**చాగలమర్రి, జనవరి 22, ప్రభాతవార్త:** పశువులకు సీజనల్‌లో వచ్చు వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఏడిఏ వరప్రసాద్ తెలిపారు. బుధవారం మండలంలోని చింతలచెరువు గ్రామంలో పాడిపశు రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాడిపశువుల కృత్రిమ గర్భదారణ, గర్భకోశ వ్యాధులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులు, మేకలు ఎద్దులు వాటిల్లో వచ్చువ్యాధుల పట్ల రైతులు అ ప్రమత్తంగా ఉండాలన్నారు. పశువులకు కృత్రిమ గర్భం ద్వారా దూడలు ప్రసవించే అవకాశం ఉందన్నారు. ఈవిధానంపై ప్రతిపాడి పశువు రైతు మక్కువ చూపాలన్నారు. పశువుల్లో ఏ సమస్య వచ్చిన పశువైద్యాధికారులను సంప్రదించాలన్నారు. ఈకార్యక్రమంలో పశువైద్యాధికారి దీపాకుమారి, విఏ సుమతి, ఏహెచ్‌ఎల్‌లు గణేష్, తిరుపతి, వీరయ్య, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన

**చాగలమర్రి, జనవరి 22, ప్రభాతవార్త:** ప్రకృతి వ్యవసాయంపై మండల వ్యవసాయ అధికారి రంగనేతాజీ రైతులకు అవగాహన కల్పించారు. బుధవారం మండలంలోని పెద్దవంగలి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వరి శనగ పంటల్లో తీసుకోవాల్సిన చర్యలపై ప్రకృతి వ్యవసాయ పద్దతులు పాటిస్తు మంచి దిగుబడులు సాధించాలన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతు లక్ష్మయ్య పొలాన్ని పరిశీలించారు. ద్రవ, జీవామృతం, ఘనజీవామృతం వాటి తయారీ గురించి రైతులకువివరించారు. ప్రస్తుతం ఉన్న వాతావరణ పరిస్థితుల్లో నేలను సంరక్షించుకుంటూ ప్రకృతి వ్యవసాయ సస్యరక్షణ చర్యలుచేపడుతూ తక్కువ పెట్టుబడితో మంచి దిగుబడులు సాధించడం నేర్చుకోవాలన్నారు. ఈపద్దతులు పాటించడం ద్వారా రైతులకు ఖర్చులు తగ్గి మంచి దిగుబడి సాధించే అవకాశం ఉందన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వైభవంగా దేవర ఉత్సవం

**తుగ్గలి,జనవరి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పగిడిరాయి గ్రామంలో బుధవారం గ్రామ దేవతల దేవర ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ దేవర ఉత్సవం వేలాదిమంది భక్తుల మధ్య భక్తిశ్రద్దలతో ప్రశాంతంగా జరిగింది. దేవర ఉత్సవాలలో పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్,ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి,మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మలతో పాటు టిడిపి నాయకులు,వైసిపి నాయకులు హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవర ఉత్సవాలకు హాజరైన నాయకులకు ఆయా పార్టీల నాయకులు,కార్యకర్తలు స్వాగతం పలికారు. దేవర ఉత్సవాల్లో పోలీసులు చాలా చాకచక్యంగా బందోబస్తు నిర్వహించడంతో ఎలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండ ప్రశాంత వాతావరణంలో కొనసాగింది. దేవర ఉత్సవాల్లో ప్రజలు ఉత్సాహంగా పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి లక్ష్మీ నారాయణరెడ్డి,మాజీ నీటి సంఘం అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి,మాజీ జడ్‌పిటిసి జగన్నాథ్‌రెడ్డి,వైసిపి నాయకులు బసిరెడ్డి,సర్పంచ్ సలహాదారుడు బోడిబండ హనుమంతు,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీరాంగౌడ్,హెచ్‌ఎం,టీచర్,టిడిపి నాయకులు నక్కల దామోదర్,నక్కల రమేష్,ఎర్రమీసాల సుంకన్న,డీలర్ సుంకన్న,ఏపి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దబ్బల కృష్ణ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు చెరువును ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు

**:– పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్**

**ఆలూరు,జనవరి 22,ప్రభాతవార్త:** ఆలూరు చెరువును ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ హెచ్చరించారు. బుధవారం ఆక్రమణకు గురైన ఆలూరు చెరువును ఆయన పరిశీలించారు. చెరువు గురించి పత్రికల్లో వార్తలు రావడంతో చెరువు వివరాలను తహాశీల్దార్ గోవింద్ సింగ్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు డిప్యూటీ తహాశీల్దార్ విజయ్‌కుమార్,విఆర్ఓ మహేంద్ర,సర్వేయర్ అరుణజ్యోతిలు వున్నారు.

# డిపిలలో కల్వర్టును బాగు చేద్దాం

**హొళగుంద,జనవరి 22,ప్రభాతవార్త:** పెద్దహరివాణం సెక్షన్ 65,66,67,68డిపిలలో కల్వర్టు సమస్యలను బాగు చేద్దామని డబ్ల్యుయుఏ చైర్మన్ గురులింగ,డిసి చైర్మన్ ప్రసాద్,డిఈ షఫీవుల్లాలు అన్నారు. 68పిడిలో కల్వర్టులు దారి అన్నీ బాగోలేవని గ్రాంట్‌లు మంజూరు చేయాలని 68డిపి టిసి చంద్ర తెలిపారు. పెద్దహరివాణం సెక్షన్‌లో అనేక సమస్యలు తెలుపగా ఎస్టిమేషన్‌లు రెడీ చేయిస్తున్నామని అయిన వెంటనే చేద్దామని డిసి ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్,టిడిపి నాయకులు నాగరాజు,శివ తదితరులు పాల్గొన్నారు.

# రెగ్యులర్ ఆధార్ సెంటర్ ఏర్పాటు పట్ల హర్షం



**హొళగుంద,జనవరి 22,ప్రభాతవార్త:** ప్రజల సమస్యలను గమనించి ఎంపిడిఓ విజయలలిత రెగ్యులర్ ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేయించడం హర్షణీయమని ఎస్‌డిపిఐ ఆలూరు అసెంబ్లీ అధ్యక్షులు హమీద్,ప్రధాన కార్యదర్శి సుభాన్, కార్యదర్శి సలాంలు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం ఎస్‌డిపిఐ నాయకులు ఎంపిడిఓకు రెగ్యులర్ ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని అర్జీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎంపిడిఓ సమస్యను గమనించి మండలంలో మూడుచోట్ల హొళగుంద సచివాలయం-3,హెబ్బటం,చిన్నహ్యాట గ్రామాల్లో రెగ్యులర్ ఆధార్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలియజేశారన్నారు. ప్రజల సమస్యలు గుర్తించి ఆధార్ సెంటర్ ఏర్పాటు చేసిన ఎంపిడిఓ విజయలలితకు వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సలాం,మెహాఫ్జ్,వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికిన సుల్తాన్



**తుగ్గలి,జనవరి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని హుసేనాపురం గ్రామానికి నూతన సిసిరోడ్డు ప్రారంభోత్సవానికి విచ్చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్‌కు ఆ గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు, సిపిఐ పార్టీ మండల అధ్యక్షుడు సుల్తాన్‌లు పూలమాలలు వేసి వివిధ రకాల బాణసంచా కాలుస్తూ డప్పు వాయిద్యాల మధ్య ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వగృహం నందు ఏర్పాటు చేసిన తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ కార్య నిర్వహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకటరాముడు,మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,ఎస్‌టి సెల్ జిల్లా నాయకులు వెంకటపతి,మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్, సుధాకర్,ఏకాంత తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీకి శాశ్వతంగా గాజుగ్లాసు గుర్తును కేటాయించడం పట్ల హర్షం..!




**పెద్దకడుబూరు,జనవరి 22,ప్రభాతవార్త:** జనసేన పార్టీని కేంద్ర ఎన్నికల సంఘం ప్రాంతీయ పార్టీగా గుర్తించి గాజుగ్లాసు గుర్తును శాశ్వతంగా తమ పార్టీకి ప్రకటించడంపై జనసేన మండల అధ్యక్షులు జిలకల గణేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ జనసేన నేత పవన్‌కళ్యాణ్ సమాజంలో మార్పు కోసం అవినీతి నిర్మూలనకై ముఖ్య ఆశయాలతో 2014 మార్చి 14న జనసేన పార్టీని స్థాపించడం జరిగిందని దశాబ్దకాలం పాటు నిర్విరామంగా పోరాటాలు చేస్తూ ప్రజల పక్షాన నిలబడడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో 21ఎమ్మెల్యే సీట్లు,2ఎంపి స్థానాలను కైవసం చేసుకుందన్నారు. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ నిలబెట్టుకుంటున్నారన్నారు.

# వలసలు వెళ్లొద్దు..!



**హొళగుంద,జనవరి 22,ప్రభాతవార్త:** కూలీలు వలసలు వెళ్లకుండ గ్రామాల్లో ఉపాధి హామీ పనులు ఉపయోగించుకోవాలని సిఆర్‌పిలు లక్ష్మప్ప,తుకారం, రేణుకలు కోరారు. బుధవారం రచ్చబండ కార్యక్రమంలో భాగంగా పొన్నూరు క్యాంపులో గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వలసలు వెళ్లడం వల్ల అనేక రోగాల బారిన పడి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతాయన్నారు. అలాగే మీ పిల్లల భవిష్యత్తు నాశనమై విద్యకు దూరమవుతారని గుర్తు చేశారు. మండల కేంద్రమైన హొళగుందలో సీజనల్ హాస్టల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఏడాది వలసలు నివారించేందుకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ద తీసుకుంటుందని ఉపాధి హామీ పనులలో ప్రతిఒక్కరికి పనికి తగిన వేతనం దొరుకుతుందని, బొంబాయి,హైదరాబాద్,బెంగళూరు సుదూర ప్రాంతాలకు వలసలు వెళ్లి అధిక ఖర్చులతో వ్యయప్రయాసాలు పడటం కంటే మన గ్రామంలోని ఉపాధి హామీ పనులను,సీజనల్ హాస్టళ్లను ఉపయోగించుకుని కుటుంబాలు చిన్నాభిన్నం కాకుండ పిల్లాపాపలతో సంతోషంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలి

**దేవనకొండ,జనవరి 22,ప్రభాతవార్త:** విద్యారంగ సమస్యలపై విద్యార్థులు ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కుమార్ అన్నారు. బుధవారం మండల మానవ వనరుల కేంద్రం నందు మండల విద్యా శాఖ అధికారి తిమ్మారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటిశెట్టిల చేతుల మీదుగా ఏఐఎస్ఎఫ్ 2025నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శరత్ కుమార్ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో విద్యార్థులందరు ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంలో భాగంగా బాగా చదివి మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి భాస్కర్,కోశాధికారి సురేంద్ర,నాయకులు భరత్,బాలరాజు,మురళి,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు అభివృద్ధి కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుంటుంది..!

**:– కబ్జాకు గురైన చెరువును పరిశీలించిన ఆలూరు జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప**

**ఆలూరు,జనవరి 22,ప్రభాతవార్త:** ఆలూరు అభివృద్ధి కోసం జనసేన పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని ఆలూరు తాలుక జనసేన పార్టీ ఇంచార్జ్ తెర్నేకల్ వెంకప్ప అన్నారు. బుధవారం కబ్జాకు గురైన ఆలూరు చెరువును జనసేన నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో తెర్నేకల్ వెంకప్ప మాట్లాడుతూ 155ఎకరాల విస్తీర్ణం కలిగి ఉన్న ఆలూరు చెరువును గత వైకాపా ప్రభుత్వంలో కొందరు నాయకులు ఆక్రమించుకుంటే జనసేన పార్టీ తరుపున అడ్డుకున్నామన్నారు. అయితే ఇప్పుడు కొందరు చెరువులో ప్లాట్లు వేసేందుకు రాళ్లు పాతారన్నారు. ప్రభుత్వ చెరువును రక్షించుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు. చెరువును ఆక్రమించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. చెరువులో ఆలూరు గ్రామ ప్రజల దాహార్తిని తీర్చేందుకు సమ్మర్‌స్టోరేజ్ ట్యాంకు నిర్మిస్తామన్నారు. చెరువును ఆక్రమించే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌తో పాటు రెవెన్యూ,మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు కోరినట్లు తెలిపారు. అలాగే చెరువును సంరక్షించి ఆక్రమణలకు గురికాకుండ చూడాలని పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఎవరైనా అవినీతి,అక్రమాలకు పాల్పడితే అధిష్టానం దృష్టికి సమస్యను తీసుకెళ్తామని తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కొందరు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటూ పోతే ప్రభుత్వ పాఠశాలలు,పార్కులు,సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు నిర్మించేందుకు ప్రభుత్వ స్థలాలు లేకుండా పోతాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటి కోఆర్డినేటర్ రంజిత్‌కుమార్,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక డంప్ వద్ద ట్రాక్టర్ యజమానులు ధర్నా



**నందికొట్కూరు,జనవరి 22,ప్రభాతవార్త:** పట్టణంలో ఏర్పాటు చేసిన ఇసుక డంప్ యార్డు వద్ద అధిక ధరకు విక్రయిస్తున్నారని, కర్నూలు నుండ తెస్తే పోలీసులతో డంప్ నిర్వాహకులు కేసులు పెట్టిస్తున్నారని ట్రాక్టర్ల యజమానులు బుధవారం ధర్నా చేశారు. టన్ను రూ.744లు ఉండగా వెయ్యి నుండి 11 వందల వరకు విక్రయిస్తున్నారని, ప్రశ్నిస్తే దూరం నుండి తెస్తున్నామని చెబుతున్నారని వారు తెలిపారు. ప్రభుత్వం ఒక వైపు ఉచితం అంటు ఎవరు పట్టుకోకూడదని సి.ఎం. చంద్రబాబు ప్రకటస్తున్నారని అయితే బ్రాహ్మణకొట్కూరు, మిడుతూరు పోలీసులు ట్రాక్టర్లను పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నారని వారు ఆరోపించారు. కర్నూలు నుండి ఇసుక తెచ్చి లబ్దిదారులకు రూ.4 వేల నుండి రూ.5 వేలకు చేరుస్తున్నామని, అయితే డంప్‌యార్డు వద్ద టన్ను ఇసుకను అధిక ధరకు కొని ఎక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని వారు తెలిపారు. ఇప్పటికైన సంభంధిత ఉన్నతాధికారులు స్పందించి డంపు యార్డు నిర్వాహకులపై తగు చర్యలు తీసుకొని జిల్లాలో ఎక్కడి నుండి అయిన ట్రాక్టర్ యజమానులు ఇసుకను తెచ్చుకునేలా అనుమతులు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

# చిరిగిపోయిన శిలాఫలకం స్టిక్కర్లు



**మద్దికెర,జనవరి 22,ప్రభాతవార్త:** మద్దికెర మండల కేంద్రంలోని కొండమ్మ బావి దగ్గర గత ప్రభుత్వ హయాంలో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగింది. రోడ్డు నిర్మాణానికి గుర్తుగా శిలాఫలకం ప్రారంభోత్సవాన్ని గత ప్రభుత్వ హయాంలో వైసిపి మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ప్రారంభించారు. ప్రారంభించిన కొన్ని సంవత్సరాలు దాటకముందే శిలాఫలకంపై నాణ్యత లేని స్టిక్కర్లు అతికించడంతో స్టిక్కర్లు చిరిగిపోవడం జరిగిందని పలువురు చర్చించుకుంటున్నారు. శిలాఫలకం అంటే తరతరాలకు గుర్తిండిపోయే విధంగా అక్కడ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలపై బడ్జెట్‌తో సహ ప్రజా ప్రతినిధుల పేర్లు చెక్కడం జరుగుతుంది. ఇలా తూతూమంత్రంగా రేడియం స్టిక్కర్ అతికించి ప్రారంభించడంలో అంతర్యం ఏమిటి,శిలాఫలకమే ఇలా నాణ్యత లేకుండ చేస్తే సిసిరోడ్డు యొక్క నాణ్యత ఎలా ఉంటుందో ఇట్టే అర్థమవుతుందని కాలనీవాసులు గుసగుసలాడుకుంటున్నారు.

# వయోజనులకు విద్యను అందించాలి..!




**దేవనకొండ,జనవరి 22,ప్రభాతవార్త:** ఒక వాలంటరీ టీచర్‌కి 10మంది వయోజనులకు విద్యను అందించాలని ఏపిఎం నరసన్న,జిల్లా వయోజన విద్య సూపర్‌వైజర్ ఫయాజ్‌లు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దేవనకొండలో మండల మహిళా సమాఖ్య స్త్రీశక్తి భవనంలో ఉల్లాస్‌కి సంబంధించి రెండవ విడత మూడవరోజు బుధవారం వాలంటరీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణలో ఒక వాలంటరీ టీచర్‌కి 10మంది నిరక్షరాసులను అక్షరాసులుగా చేసే పని అప్పగించడం జరిగిందన్నారు. వారు ఏ విధంగా చదువు చెప్పాలి ఈ మూడు నెలల కాలంలో వాళ్లని అక్షరాసులుగా ఎలా చేయాలి అనే దానిపై శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. వారికి వయోజనులకు సంబంధించి బుక్స్,వారి అటెండెన్స్,వాలంటరీ టీచర్‌కు సంబంధించిన మార్గదర్శిని బుక్స్‌ను పంపిణీ చేయడం జరిగింది. నేటి నుంచి వీరు వారికి సంబంధించిన పది మందికి విద్య నేర్పించాలని తెలియజేశారు. వాలంటరీ టీచర్లు అందరితో పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు డిపార్ట్‌మెంట్‌కి సంబంధించిన సిసిలు,అకౌంటెంట్, విఓఏలు,వివిధ గ్రామాల వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

# మలుపులు మృత్యువుకు హారాలు

- వేగంగా వస్తే బోల్తా పడడమే
- స్పీడ్ బ్రేకర్ లేకనే ప్రమాదాలు
- ప్రభుత్వాసుపత్రి పంచాయతీ ఆఫీస్ రద్దీగా ఉండే ఏరియాలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని బిక్కు బిక్కుమంటున్న ప్రజలు
- బళ్లారి కర్నూలు నేషనల్ హైవే ఇటు గుంతకల్ రోడ్డు నిత్యం రద్దీగా ఉండే రోడ్డు కావడంతో ఎప్పుడు ఏమి జరుగుతోందనన్న ఆందోళన

-ప్రమాదాలు జరగకుండా కట్టడి చేయాలంటున్న అక్కడ నివాసముంటున్న వ్యాపారస్తులు ప్రజలు



**ఆలూరు రూరల్, జనవరి22, ప్రభాతవార్త:** ఆలూరులో చెక్‌పోస్టు క్రాస్ ఇటు గుంతకల్, మొలగవెల్లి వెళ్లే వాహనాలు చాలా ఓవర్ స్పీడ్‌తో రావడంతో అలాగే ఇటు కర్నూలు, బళ్లారి వెళ్లే వాహనాలు నేషనల్ హైవే కావడంతో చాలా ఓవర్ స్పీడ్‌తో రావడమే కాకుండా పలుమార్లు ప్రమాదాలు కూడా చోటు చేసుకున్నాయి. ఈ ఏరియా గుండా అగ్రహారం, కురువెల్లి రైతులు ఉదయం పూట మార్కెట్‌కు కాయగూరలు తదితర వాటిని విక్రయించడానికి ఆలూరుకు వస్తుంటారు. అలాగే ఆసుపత్రికి మొలగవెల్లి, రామదుర్గం తదితర గ్రామాల నుంచి కూడా పని నిమిత్తం ఆలూరుకు వస్తుంటారు. అయితే ఈ క్రాస్‌ను గమనించకుండా ఓవర్ స్పీడ్‌గా వస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. అయితే కొన్ని సందర్భాల్లో లారీలు రాత్రిపూట ఓవర్ స్పీడ్ రావడంతో కంట్రోల్‌కాక డివైండర్లను ఢీకొన్న సందర్భాలు ఉన్నాయి. ఇలాంటి ప్రమాదాలు రాత్రిపూట కాకుండా పగలు పూట జరిగితే ఎంతో రద్దీగా ఉన్న ఏరియా కాబట్టి ఎంతో ప్రమాదకరమని అక్కడ ఉన్న వ్యాపారస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఉదయం పూట వాకర్స్ కూడా నడుచుకుంటూ వెళ్లాంటే భయమేస్తుందని నేషనల్ హైవేలో సంబంధిత అధికారులు స్పీడ్ కంట్రోలర్స్‌ను ఏర్పాటు చేయాలని వాకర్స్ కూడా డిమాండ్ చేస్తున్నారు. ఇకపోతే రద్దీగా ప్రతి బుధవారం హైవే పక్కనే ప్రభుత్వాసుపత్రి ఉండడంతో గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు చాలా మంది వస్తుంటారు. అయితే దీన్ని గమనించకుండా గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు రోడ్డు దాటుతుండడంతో ఇటు ద్విచక్రవాహనదారులు, కారు, ఆటోలు స్పీడ్‌గా రావడంతో వారు కూడా ప్రమాదాలకు గురయ్యారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు, నేషనల్ హైవే అధికారులు కాని స్పీడ్ కంట్రోల్‌చేసి అలాగే ఆర్అండ్‌బీ అధికారులు గుంతకల్ రోడ్డులో చెక్‌పోస్టు వద్ద స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని



## నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పదవికి అర్హుడు -యస్ఎ గఫూర్



**కోవెలకుంట్ల, జనవరి 22,ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు, నందమూరి తారక రామారావు మనుమడు, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పదవికి అర్హుడని ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆపె ్షన్ సభ్యులు యస్ఎ గఫూర్ అన్నారు. బుధవారము అయన కోవెలకుంట్లలో విలేక్లతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఒక్క సారి మినహా ఏ నాడు మంగళగిరి తెలుగు దేశం పార్టి గెలువ లేదని అలాంటి నియోజక వర్గంలో ఒక సారి పరాజము సవి చూసిప వెనుతిరగ కుండా అక్కడ అబివృద్ధి చూపిస్తు 2024 రాష్ట్ర చరిత్రలో అదిక మోజార్టి సాదించారని చెప్పారు.అలాంటి వ్యక్తి సామాన్యమైన మంత్రి పదవితో సరిపెట్టడము మంచి కాదన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా యువగళము పేరుతో పాదయాత్ర చేసి తెలుగు దేశం పార్టి ఒక ఊపు తెచ్చాడని అయన చెప్పారు. అలాగే ఉన్నత విద్యావంతుడని అమెకారిలో చదివి రాజకీయాలో ప్రవేశించి ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో మంచి అవకాశాలను వదులుకు ఇచ్చాడని చెప్పారు. గత 2014లో పాలన అనుభవము ఉందని చెప్పారు. అయన ఒక మారు ఉపముఖ ్యమంత్రి పదవి ఇవ్వాలని బిజేపి, జనసేన, తెలుగు దేశం పెద్దలను బనగానపల్లె నియోజక వర్గంతరుపున యస్ఎ గఫూర్ డిమాండు చేశారు.

## పెద్దమరివీడు ఉపాధ్యాయుడికి తెలుగు కీర్తి పురస్కారం ప్రధానం

**గోనెగండ్ల జనవరి 22 ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దమరివీడు గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అరెకటిక నాగేశ్వరరావు మంగళవారం శ్రీశ్రీ కళావేదిక సంస్థ ప్రకటించిన తెలుగు కీర్తి పురస్కారంను అందుకున్నారు.కవి, రచయితగా నాగేశ్వరరావుకు పేరుంది. తెలుగులో రెండు వేలుకు పైగా వచన కవితలు,మణిసూలు ప్రక్రియలో 500, సున్నత ప్రక్రియలో 700,బాల సాహిత్యంలో 100పైగా గేయాలు మెరుపులు, తణుకులు, ముత్యాలహారం, రాజశ్రీయులు మొదలైన ప్రక్రియలో శతాధికంగా వ్రాసి 300 పైగా పురస్కారాలు నాగేశ్వరరావు పొందారు.అలాగే నాగేశ్వరరావు కవినేత్రం,యుగపురుషులు, కవిపుం గవులు, జాతి నేతలు, అక్షర శ్రామికుడు అనేక పుస్తకాలను కూడా రచించి ప్రచురించారు.ఆయన తెలుగు భాషాకు చేసిన సేవలను గుర్తించి విజయవాడ శ్రీశ్రీ కళావేదిక అధ్యక్షుడు కత్తి మండ ప్రతాప్ ఆధ్వర్యంలో శ్రీమతి కొల్లి రమావతి(జాతీయ కన్వీనర్ శ్రీశ్రీ కళావేదిక) జాతీయ అధ్యక్షురాలు ఈశ్వరీభూషణం పార్థసారథి సత్కరించి,తెలుగుకీర్తి జాతీయ పురస్కారంను అందజేశారు.పురసా ్కరంను అందకున్న నాగేశ్వరరావుకు తోటి ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## మార్కెట్‌యార్డు చైర్మన్ స్థానానికి శేషగిరి సరైనోడు..!



**హొళగుంద,జనవరి 22,ప్రభాతవార్త:** ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవికి టిడిపి సీనియర్ నాయకులు చిన్నహ్యాట శేషగిరి సరైనోడు అని దళిత సంఘాల సీనియర్ నాయకులు బసప్ప,హనుమంతు,వరాల వీరేష్‌లు అన్నారు. బుధవారం వారు విలేకర్లతో మాట్లాడుతూ ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ పదవి ఎస్‌సి రిజర్వుడుకు కేటాయించడంతో టిడిపి జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. నియోజకవర్గ స్థాయిలో దళితులు,అట్టడుగు అణగారిన వర్గాలకు బాసటగా నిలిచే చిన్నహ్యాట శేషగిరి పీడితుల పక్షాన ప్రజాగొంతుకై ఎన్నో విప్లవాత్మక ఉద్యమాలు చేశారన్నారు. ఆలూరు తాలుకా వ్యాప్తంగా నిష్కళంకితుడు, వివాదరహితుడు, అనుభవజ్ఞుడు, సుపరిచితుడు, కార్యదర్శుడు,రైతుబంధు,ప్రజాపక్షపాతిగా ఉంటూ ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేశారన్నారు. రాజకీయ కోవిదుడు రాజకీయ రంగ ప్రవేశం నుంచి నేటి వరకు కూడా తెలుగుదేశం పార్టీయే తన కుటుంబంగా ఆలూరులో పార్టీ పునర్వైభవం కోసమే గత 26సం॥లుగా పట్టువీడని విక్రమార్కుడై పాటుపడుతున్న చిన్నహ్యాట శేషగిరి నిబద్ధత,సేవలు వెలకట్టలేనివన్నారు. అయితే ఆలూరు నియోజకవర్గంలోని ప్రతి మండల వాసులు కూడా మార్కెట్‌యార్డు చైర్మన్లుగా అవకాశం పొందినప్పటికీ అభివృద్ధికి అందనంత దూరంలో ఉందన్నారు. ఈసారి తప్పకుండ రాజకీయ అనుభవం కలిగిన సీనియర్ నేత హొళగుంద మండలానికి చెందిన చిన్నహ్యాట శేషగిరికి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ దళిత నాయకులు దేవన్న,రాజు,దళిత యువ నాయకులు రాజేష్,అనిల్,నాగేష్,దళిత,ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

## గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి..

:- రూ.95లక్షల వ్యయంతో నిర్మించిన సిసి ప్రారంభోత్సవం



**తుగ్గలి,జనవరి 22,ప్రభాతవార్త:** అన్ని రంగాల్లో గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ అన్నారు. బుధవారం తుగ్గలి మండలం కడుమకుంట్ల గ్రామ పంచాయతీలోని హుసేనాపురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి నుండి ఊరి చివర వరకు రూ.95లక్షలు ఉపాధి హామీ నిధులతో నూతనంగా నిర్మించిన సిసిరోడ్డును పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ చేతుల మీదుగా ఆ పార్టీ కార్యనిర్వాహణ రాష్ట్ర కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్‌రాముడు,ఆ గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుల్తాన్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రాన్ని గ్రామాలను అభివృద్ధి చేస్తూనే ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం వల్ల రాష్ట్రం ఆర్థికంగా చిన్నాభిన్నం అయ్యిందని అన్ని వ్యవస్థలను నాశనం చేశారని మండిపడ్డారు. కేంద్రప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ల సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు నడుస్తుందని ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకునే విధంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు,ఎస్‌టి సెల్ జిల్లా నాయకుడు వెంకటపతి,మాజీ ఎంపిపి కొమ్ము వెంకటేష్,వెంకటస్వామి,మాజీ సర్పంచ్ పకీరప్ప, సుధాకర్,ఏకాంత్, తులసినాయక్, పిఆర్‌డిఈ ఆదిశేష య్య,ఏఈ వెంకటేశ్వర్లు,ఏపిఓ హేమసుందర్, కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డి,టెక్నికల్ అసిస్టెంట్ జయ రాముడు, ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీకాంత్‌తో పాటు మరింతమంది టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిమ్మనాయునిపేట అబ్దుల్లాపురం గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**కొలిమిగుండ్ల, జనవరి22, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని తిమ్మనాయునిపేట మరియు అబ్దుల్లాపురం గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారిణి జ్యోతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె పంట నమోదు మరియు ఈ కేవైసీ, జొన్న, మొక్కజొన్న, పసుపు పంటల యొక్క సస్యరక్షణ చర్యల గురించి రైతులతో చర్చించడం జరిగింది. అలాగే రైతులు రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచుకోవాలని ఆమె సూచించారు. అలాగే రైతులు వ్యవసాయాధికారుల సలహాలు, సూచనలు పాటించి పంటల సాగులో అధిక దిగుబడి సాధించాలని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తిమ్మనాయునిపేట గ్రామ సర్పంచ్ ఏ.గోపాల్, అబ్దుల్లాపురం గ్రామ సర్పంచ్ నారాయణరెడ్డి, ఆయా గ్రామాల రైతులు, వీఏఏ సందీప్ కుమార్, ఎంపిఈవో సోనియా బేగం, మనోహర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రజక కార్పొరేషన్‌కి వెయ్యి కోట్లు కేటాయించాలి..!

:- ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈరన్న,నాగరాజు



**ఆలూరు,జనవరి 22,ప్రభాతవార్త:** రజక కార్పొరేషన్‌కి వెయ్యి కోట్లు కేటాయించాలని ఏపి రజక వృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఈరన్న,నాగరాజులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని హత్తిబెళగల్ గ్రామం నందు ఏపి రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో రజకులకు సామాజిక భద్రత లేదని రజకుల పట్ల దాడులు,మహిళలు,బాలికలపై అత్యాచారాలు నేటికీ కొనసాగుతున్నాయని వీటిని అరికట్టేందుకు ఎస్‌సి,ఎస్‌టి అట్రాసిటీ మాదిరిగా సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. రజక వృత్తిదారులకు కార్పొరేషన్ ద్వారా 90శాతం సబ్సీడీతో ప్రతి కుటుంబానికి వృత్తి నైపుణ్యం పెంచుకునేందుకు కుటుంబాలు అభివృద్ధి చెందేందుకు లక్ష రూపాయలు రుణాలు ఇవ్వాలన్నారు. 50సం॥లు పూర్తయిన రజకులకు పెన్షన్,వృత్తి చేసేవారికి చెరువులు,దోబీఘాట్ స్థలాలపైన రజకులకు పూర్తి హక్కు కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దోబీ పోస్ట్ భర్తీ చేసి యువతీ,యువకులకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సమస్యల పరిష్కారం కొరకు పోరాటాలు కొనసాగిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రజకులు ఐక్యంగా రాష్ట్రం,జిల్లాలో పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్, వెంకటేష్,శివసాయి,హత్తిబెళగల్ నాగేంద్ర,ఏర్రిస్వామి,నాగరాజు,రాజప్ప,రామన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

:-రైతుకు రూ.50,000 నష్టం

:-ప్రభుత్వం ఆదుకోవాలంటున్న గ్రామస్తులు



**చెట్నహళ్ళి(మంత్రాలయం),జనవరి 22,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో ప్రమాదవశాత్తు ఓ గడ్డివాము దగ్ధమైన సంఘటనబుధవారం చోటుచేసుకుంది.వివరాల మేరకు గ్రామానికి చెందిన బోయ కాటంభీముడు అనేరైతు బీరప్పగుడి సమీపంలో పశుగ్రాసం నిమిత్తం గడ్డివాము వేశాడు.అయితే బుధవారం వేకువజాము సమయంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమయ్యింది.ఈ సంఘటనలో పశుగ్రాసం మొత్తం కాలి బూడిదయ్యింది.రైతుకు సుమారు రూ.50,000 నష్టం సంభవించింది.అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించినా వారు వచ్చేలోపు జరగాలి ్సన నష్టం జరిగిపోయింది.పశుగ్రాసం కాలిపోయిన రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి22, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలోని పాణ్యం నియోజకవర్గం తమ్మరాజుపల్లెలో రోడ్డు ప్రమాదానికి గురై స్పృహ కోల్పోయిన గుర్తు తెలియని మహిళను గమనించి సకాలంలో పాణ్యం ప్రభుత్వాసుపత్రికి తరలించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ మేరకు హైదరాబాద్ నుండి బనగానపల్లెకు మంత్రి వస్తున్న క్రమంలో బాధిత మహిళను చూసి సకాలంలో ఆసుపత్రికి తరలించారు. మహిళ రోడ్డు పై తీవ్ర గాయాలతో స్పృహ కోల్పోయి ప్రాణపాయ స్థితిలో ఉన్న విషయాన్ని గమనించి సకాలంలోనే ఆసుపత్రికి తరలించారు. బాధిత మహిళను వెంటనే పాణ్యం ప్రభుత్వాసుపత్రికి తన కాన్వాయ్‌లో తరలించి మెరుగైన వైద్యసదుపాయం అందించాలని వైద్యులను మంత్రి ఆదేశించారు. ఈ మేరకు మానవత్వం చాటుకున్న మంత్రి తీరు పై స్తానికులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

## పిల్లలలో నైపుణ్యాలను వెలికి తీయడానికి బాలోత్సవాలు దోహదపడుతాయి

-జిల్లా విధ్యాధికారి పి.జనార్ధన్‌రెడ్డి



**నంద్యాల హాస్పటల్,జనవరి 22,ప్రభాతవార్త:** విద్యార్థులకు విజ్ఞాన సముపార్జనలకు గాను ప్రతిభ పాటవాలు ప్రదర్శించడానికి వారిలోని నైపుణ్యాలను వెలికి తీయడానికి మంచి కేంద్రాలుగా నంది బాలోత్సవాలు చాలా దోహదపడుతాయని జిల్లా విద్యాశాఖ అధికారి పి.జనార్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్ టౌన్ హాలు నందు నంది విజ్ఞాన కేంద్రం జిల్లా కన్వీనర్ బి.రామరాజు ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు జరిగే నంది ద్వితీయ బాలోత్సవాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథులుగా హాజరయిన డిఇఓ మాట్లాడుతు భారతదేశ కళలు నైపుణ్యాలను సజీవంగా ఇలాంటి కార్యక్రమాలు చాల అవసరమని, నంది బాలోత్సవాలునంద్యాల జిల్లాలో జరగడం హార్షణీయమన్నారు. సెవెన్ హిల్స్ఆస్పత్రి అధినేత మారుతికుమార్ మాట్లాడుతు నందిఇ బాలోత్సవాల పేరుతో వేలాధి మంది విద్యార్థులను ఒకే చోటికి చేర్చి పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం అభినంధనీయమన్నారు. అనంతరం చిన్నారులు చేసిన నృత్యాలు,జానపద నృత్యాలు,ఆటలు పాటులు,వ్యాసరచన, పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో బాలోత్స ఆహ్మాన సంఘం ప్రధాన కార్యదర్శి జి.బాస్కర్‌రావు, గౌరవ సలహాదారులు శంకరయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి డి.మౌలాలి, కోశాధిఇకారిఇ గురుస్వామి, కార్యనిర్వాఆక సభ్యులు ప్రసాద్, గోపాల్, సుధాకర్, మాణిక్యం,నాగేంద్ర,ఎం.ఆర్.నాయక్, లక్ష్మణ్,చిన్న పిల్లల వైద్య నిపుణులు డా.రాకేష్‌రెడ్డి, ఈఎన్‌టి వైద్య నిపుణులు డా.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవాసియ హాస్టల్‌ను తనిఖి చేసిన ఏపిసి



**నంద్యాల హాస్పటల్,జనవరి 22,ప్రభాతవార్త:** పట్టణంలోని నందమూరినగర్ లోని స్టార్ సొసైటి ద్వారా నిర్వహించబడుతున్న నేతాజీ సుబాష్ చంద్రబోస్ ఆవాసియ విద్యాలయాన్ని జిల్లా సమగ్ర శిక్ష అడిషినల్ ప్రాజెక్టు కో-ఆర్డీనేటర్ యస్. ప్రేమంత్‌కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన విద్యార్థులతో మాట్లాడుతు హాస్టల్‌లో భోజన సదుపాయాలు, వసతులు, విద్య ఎలా ఉందని, ఏమైన సమస్యలు ఉంటే తెలపాలని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినీ, విద్యార్థులకు నిర్వాహాకులు వేరువేరుగా వసతులు ఎర్పాటు చేయడంపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యామ్నాయ పాఠశాలల కో-ఆర్డీనేటర్ రఘురామిరెడ్డ, సిబ్బంది నాగలక్ష్మి, లక్ష్మిదేవి, రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేసిన బీసీ ఇందిరారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి22, ప్రభాతవార్త:** ఉత్తరాఖండ్ రా ష్ట్రంలో ఈనెల 27వ తేది నుండి 31వ తేది వరకు జరగనున్న జాతీయస్థాయి సీనియర్ హ్యాండ్‌బాల్ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున బనగానపల్లె మండలంలోని హుసేనాపురం గ్రామానికి చెందిన ఏ.జగదీష్ అనే విద్యార్థి ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడులశాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి సతీమణి, రాష్ట్ర థాయ్‌బాక్సింగ్ చైర్‌పర్సన్ బీసీ ఇందిరారెడ్డి జగదీష్‌ను అభినందించారు. అలాగే జాతీయస్థాయిలో కూడా తన ప్రతిభను కనబరిచి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ప్రోత్సహిస్తూ సదరు విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ రైతు హుస్సేనాపురం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్‌లు స్వాధీనం



**మంత్రాలయం, జనవరి 22, ప్రభాతవార్త:** మంత్రాల యంలోని తుంగభద్ర నదినుండి అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌లను స్వాధీనం చేసు కున్నట్లు బుధవారం తహశిల్దార్ సల్కా పురం రవి అన్నారు.ఈ సం దర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్నారన్న రాబడిన సమాచారం మేరకు నదిలోకి వెళ్ళి ట్రాక్టర్‌లను పట్టుకున్నామనన్నారు.రెండు ఇసుక ట్రాక్టర్‌లనుసీజ్ చేసినట్లు వెల్లడించారు.

## ప్రపంచానికి రాముడే ఆదర్శం..!



**ఆదోని,జనవరి 22,ప్రభాతవార్త:** ప్రపంచానికి రాముడే ఆదర్శమని కల్లుమఠం గురు సిద్ద స్వామి అన్నారు. పట్టణంలోని గణేష్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో(జనవరి 22న) బుధవారం అయోధ్య శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా పూజా కార్యక్రమం,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ సర్కిల్ యువకుల ఆధ్వర్యంలో ఎంతో చక్కగా ఈ కార్యక్రమం నిర్వహించారని వారి బృందం అందరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ శివకుమార్,నాగరాజు, సురేష్,సత్య,రాఘవేంద్ర, రాము,మణికంఠ,అంజయ్,శివ, కాశీ,ఉదయ్, మోహన్, మల్లీ,రవి, విశ్వనాథ్,సాయి తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్‌రహిత ఆంధ్రప్రదేశ్ పై అవగాహన కార్యక్రమం



**బనగానపల్లె, జనవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లలిత ఆధ్వర్యంలో డ్రగ్స్‌రహిత ఆంధ్రప్రదేశ్ పై సెన్సిటైజేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ లలిత మాట్లాడుతూ యువతలో డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడం మరియు వాటి నుంచి యువతను దూరంగా ఉంచడం లక్ష్యంగా కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. దీనిలో భాగంగా కళాశాలలో ప్రత్యేక కమిటిని ఏర్పాటుచేశామని దీనిలో అధ్యాపకులు, విద్యార్థులు సభ్యులుగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా యువత డ్రగ్స్ వినియోగం నుండి విముక్తి పొందడం వారి జీవితం పై సానుకూల మార్పులను చేర్చడం ముఖ్య ఉద్దేశ్యమని ఆమె తెలిపారు. కళాశాల డ్రగ్ ్సరహిత ఆంధ్ర ప్రదేశ్ నోడల్ అధికారిణి కౌలస్యదేవి మాట్లాడుతూ మాదకద్రవ్యాల సరఫరా ఒక చైన్‌లా సాగుతోందని వీటి సరఫరా కిల్లీ దుకాణాలు, కాఫీ షాప్‌ల ద్వారా కూడా జరుగుతుందన్నారు. సిగరెట్లు, ఆల్కహాల్ వంటి గేట్‌వే డ్రగ్స్ ద్వారా మాదకద్రవ్యాలు తీసుకోవడం మొదలవుతుందన్నారు. మాదకద్రవ్యాలు కలిగి ఉంటే పడే కఠిన శిక్షల గురించి తెలిపారు. డాక్టర్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడంతో శరీర అవయవాలతోపాటు మెదడు పై ప్రభావం చూపిస్తుందన్నారు. కొంత మంది దొంగతనాలు చేసి డ్రగ్స్ కొనుక్కో వడం చేస్తున్నరన్నారు. అలాగే అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు తీసుకునే వారిని నేరస్థులు గా చూడకుండా డీ అడిక్ట్ చేసేందుకు సహకరించాలని చెప్పారు. తల్లిదండ్రులు, డాక్టర్లు, సమాజం, మీడియా కూడా సహకరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఉమామహేశ్వరరెడ్డి, రామన్న, ఉమాశంకర్, రుషేశ్వరుడు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులుత దితరులు పాల్గొన్నారు.


**కెనరా బ్యాంక్** | కర్నూలు రైతు బజారు బ్రాంచ్ (13395) కర్నూలు. ఫోన్: 9440905430

**ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం**
https://www.bankeauctions.com

| వాహనము వివరములు | రిజర్వు ధర | ధరావత్తు |
| --- | --- | --- |
| HYUNDAI i10 SPORTZ BS-IV 2013 MODEL, L M V CAR, REG NO: AP21AW2439 | రూ. 1,00,000/- | రూ. 10,000/- |

వి. మోహిద్దీన్ సాహెబ్, చెల్లించిన మొత్తం బకాయి: రూ. 6,13,696.87 + వడ్డీ, ఖర్చులు

● వాహనం తనిఖీ కొరకు తేది 29.01.2025 వరకు బ్యాంక్ పనిదినములలో సంప్రదించవలెను. ●వేలము తేదీ, సమయము: 30.01.2025 ఉ॥ 10:30 గం॥లకు (టెండర్లు తేది 29.01.2025, సా॥ 4:00 గం॥ల వరకు స్వీకరించబడును). ● ఇ-వేలం అమ్మకం జరుగు పోర్టల్: https://www.bankeauctions.com ● ధరావత్తు డ్రాఫ్ట్: "కెనరా బ్యాంక్, కర్నూలు రైతు బజారు బ్రాంచ్" పేరున తీయవలెను. లేనిచో "కెనరా బ్యాంక్, కర్నూలు రైతు బజారు బ్రాంచ్ వారి A/c No.209272434, IFSC Code:CNRB0013395" ద్వారా జమచేయవచ్చును. ● "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే" పద్ధతిలో విక్రయించబడును. ● బ్యాంక్ సంతృప్తి మేరకు కె.వై.సి. డాక్యుమెంట్ తప్పనిసరిగా సమర్పించవలెను. ● వేలం రద్దు చేయుటకు / వాయిదా వేయుటకు బ్యాంక్ వారికి సర్వ హక్కులు కలవు. ● విజయవంతమైన బిడ్డరు వాహనం యొక్క గోడౌన్ పార్కింగ్ చార్జీలు, స్టాంప్ డ్యూటీ మరియు రిజిస్ట్రేషన్ మొదలైన వాటికోసం అయ్యే అన్ని చార్జీలు భరించవలసి ఉంటుంది. ●ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 22.01.2025 — సం/- అధీకృత అధికారి

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయండి

**: భక్తులకు చిన్న ఇబ్బందులు కూడ కలుగకూడదు**
**: అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**



**శ్రీశైలం/నంద్యాల, జనవరి 22:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైల క్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడ తలెత్తకుండా శ్రీస్వామి అమ్మవార్లను సంతృప్తికరంగా దర్శించుకునేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం దేవస్థాన అన్న ప్రసాద వితరణ భవన ప్రాంగణంలోని కమాండ్ కంట్రోల్ రూంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డితో కలిసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల నిర్వహణపై జిల్లాధికారులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు, అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు, శ్రీశైలం సబ్ డిఎఫ్ఓ మహమ్మద్ అన్వర్ ఆలీ, సబ్‌కలెక్టర్ సాదిక్ త్రివినాద్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారులు సమన్వయముతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసేందుకు ఇప్పటి నుంచే సమాయత్తం కావాలని సూచించారు. శాఖల వారిగా సమీక్షిస్తూ, అవసరమైన ప్రతిపాదనలను సమర్పిస్తే దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సమన్వయం చేసి సంబంధిత ఏర్పాట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. భక్తులకు చేసే ఏర్పాట్లపై 200 శాతం పకడ్బంది ప్రణాళికలు రూపొందిస్తే 100 శాతం అమలులోకి వస్తాయన్నారు. ప్రధానంగా పారిశుద్ధం, త్రాగునీరు, టాయిలెట్స్, పార్కింగ్, రవాణా, భక్తులకు శీఘ్రదర్శనం తదితర ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా వెంటనే స్పందించి ఏర్పాట్లలో నిమగ్నం కావాలన్నారు. లక్షల మంది పాదయాత్ర భక్తులు వచ్చే మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని మెడికల్ అధికారులను ఆదేశించారు. భీముని కొలను, కైలాసద్వారం ప్రాంతాల్లో ప్రమాదానికి గురైన బాధితులకు స్ట్రేచ్చర్లు, అంబులెన్సులను కూడా అందుబాటులో ఉంచాలని కలెక్టర్ డిఎంఅండ్ హెచ్ఓను ఆదేశించారు. క్యూలైన్లలో స్వామిఅమ్మవార్ల దర్శనార్థమై వేచివుండే భక్తులు ఇబ్బందులు పడకుండా త్రాగునీరు, పాలు, అల్పాహారం అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారిని సూచించారు. తెలంగాణా, కర్ణాటక, ఇతర రాష్ట్రాల నుంచి దాదాపు 800 బస్సులు వచ్చే అవకాశం వుందని ట్రాఫిక్ అంతరాయం లేకుండా పటిష్ట ప్రణాళికలతో పార్కింగ్ చేసుకుని తిరిగి వెళ్ళేందుకు సూచిక బోర్డులతో పాటు తగు సూచనలను జారీ చేయాలన్నారు. భక్తులు ఇబ్బందులు పడకుండా సమాచారం నిమిత్తం హెల్ప్ డెస్క్, కంట్రోల్ రూమును ఏర్పాటు చేసి తగు సమాచారాన్ని భక్తులకు తెలపాలన్నారు. శ్రీశైలక్షేత్ర పరిధిలో శానిటేషన్ సిబ్బందితో ఎక్కడ చెత్తా చెదారం, మురికికాల్వలు శుభ్రం తదితర పారిశుద్ధ్య పనులను 24 గంటల పాటు మూడు షిఫ్టులలో పనిచేసేలా చర్యలు తీసుకుకోవాలని డీపిఓ ను ఆదేశించారు. అటవీశాఖ పరిధిలో ఉన్న చెక్‌పోస్టులలో ఫిబ్రవరి 19 నుండి మార్చి 1వ తేదీ వరకు ఎలాంటి రుసుం తీసుకోకుండా వాహనాలను అనుమతించాలని ఫారెస్ట్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని ప్రాంతాలలో దోమల నియంత్రణకు ఫాగింగ్ మిషన్లు వినియోగించాలని మలేరియా అధికారులను సూచించారు. హోటళ్ళలో విక్రయించే తినుబండరాలను శ్యాంపిల్స్ ను సేకరించి తనిఖీ చేయడంతో పాటు ధరల సూచికల బోర్డులను ప్రదర్శించేలా చర్యలు తీసుకోవాలని సివిల్ సప్లై, లీగల్ మెట్రాలజి అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరాకు అమలు చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సమకూర్చాలని ఎపీఎస్పి డీసీఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయముతో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. గతంలో జరిగిన చిన్న చిన్న లోటుపాట్లు వుంటే సరిచేసుకోవాలని సూచించారు. ఫారెస్ట్, పోలీసు అధికారులు సహకరించి సాక్షి గణపతి సమీపంలో ట్రాఫిక్ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బ్రహ్మోత్సవాలలో అన్ని శాఖలు బ్రహ్మాండమైన ఏర్పాట్లు చేసి విజయవంతం చేయాలని అధికారులను సూచించారు. దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు శ్రీశైలంలో భక్తులకు చేస్తున్న ఏర్పాట్లపై పిపిటి ద్వారా వివరించారు. అడిషనల్ ఎస్పి యుగంధర్ బాబు మాట్లాడుతూ క్యూ లైన్లలో భక్తులు ఇబ్బంది పడకుండా తగు ఏర్పాట్లు చేయాలని సూచించారు. దాదాపు 3 వేల పోలీసు సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు.

# జోరుగా.. మైక్రో ఫైనాన్స్ దందాలు..!

- మహిళలే లక్ష్యంగా చెలరేగిపోతున్న మిని ఫైనాన్స్
- మండలాల్లో మైక్రో ఫైనాన్స్ వ్యాపార కేంద్రాలు
- పది మంది సభ్యులకు రూ.5లక్షల లోన్
- కట్టని పక్షంలో ఇంటికి వెళ్లి అవమానకరంగా మాట్లాడుతున్న ఫైనాన్స్ ఏజెంట్లు




**ఆలూరు రూరల్, జనవరి22, ప్రభాతవార్త:** గ్రామీణ ప్రాంతాల మహిళలను గ్రూపులుగా చేసుకుని మైక్రో ఫైనాన్స్ దందాలు మరియు మిని ఫైనాన్స్ దందాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో మైక్రో ఫైనాన్స్ దందాలు విచ్చలవిడిగా కొనసాగుతుండడంతో అక్కడి ప్రభుత్వాలు మైక్రో ఫైనాన్స్‌తోపాటు ఇతర కంపెనీలకు అప్పటి ప్రభుత్వాలు చెక్ పెట్టాయి. అయితే ఇప్పుడున్న ప్రభుత్వాలు వారి పై దృష్టిసారించకపోవడంతో మళ్లీ వ్యాపారం మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోందని చెప్పవచ్చు. మొదట పల్లెల్లో కేంద్రాలను ఏర్పాటుచేసుకుని అలాగే పట్టణాల్లో రూములు అద్దెకు తీసుకుని తెల్లవారుజామున మూడో కంటికి కనిపించకుండా తమ వ్యాపారం కొనసాగిస్తున్నారు. అయితే కొన్ని బ్యాంకుల పేరిట ప్రైవేట్ వ్యక్తులను ఏర్పాటుచేసుకుని మహిళలను 10 మంది నుండి 20 మంది మహిళలను సభ్యులుగా చేర్చుకుని వారి దందాను కొనసాగిస్తున్నారు. పేదింటి ప్రజలే లక్ష్యంగా వారి వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వా్యపారాన్ని విస్తరింపజేసుకుంటున్నారు. మొదట గ్రూపులకు చిన్న మొత్తంలో నగదు రూపంలో ఇస్తూ వారం వారం మరియు నెల నెలా అధిక వడ్డీలను వసూళ్లు చేస్తూ గ్రామంలోని వారి గ్రూప్ సభ్యులకు ఏ ఒక్క మహిళ వారు ఇచ్చిన సమాయానికి డబ్బులు కట్టలేకపోతే గ్రూప్ మహిళ సభ్యుల ముందు వారిని కించపరుస్తూ అసభ్యకరంగా మాట్లాడుతూ అధిక వడ్డీలు వసూళ్లు చేస్తున్నారని కొంత మంది మహిళలు ద్వారా తెలిసింది. ఇటీవలే ఆలూరు మండల పరిధిలోని హత్తిబెళగల్ గ్రామంలో ఓ మహిళ వ్యవసాయ నిమిత్తం అప్పు తీసుకుని సమయానికి కట్టలేకపోవడంతో పది మందిలో ఆమెను అవమానకరంగా మాట్లాడడంతో ఆమె ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడంతో కుటుంబ సభ్యులు గమనించి ఆ ప్రయత్నాన్ని అడ్డుకున్నారు. వెంటనే ఆమె బంధువులు ఫైనాన్స్ కంపెనీకి సంబంధించిన సిబ్బందిని పదే పదే మా ఇంటి వద్దకు రావద్దని మీకు చెల్లించాల్సి మొత్తాన్ని అతి త్వరలోనే చెల్లిస్తామని వారు చెప్పగా దాన్ని కూడా పట్టించుకోకుండా వారి కుటుంబ సభ్యులను కూడా దూషించడంతో చేసేదిలేక మిన్నకుండిపోయారు. అయితే ఇప్పటికైనా ప్రైవేట్ ఫైనాన్స్‌లను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## నలుగురు మృతిచెందడం బాధాకరం

**– మంత్రాలయం ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం, జనవరి 22, ప్రభాతవార్త:** కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందడం చాలా బాధాకరమని మంత్రాలయం ఎంఎల్ఏ వై. బాలనాగిరెడ్డి అన్నారు. ప్రమాదం జరిగిన సమాచారం తెలుసుకున్న ఎంఎల్ఏ ప్రమాదం పట్ల విచారం వ్యక్తం చేశారు. మృతిచెందినవారి కుటుంబాలకు తమవంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ప్రమాద వివరాలను శ్రీమఠం అధికారులను అడిగి తెలుసుకున్నారు. మరోసారి ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా శ్రీమఠం చర్యలుతీసుకోవాలని కోరారు.

## మృతి చెందిన కుటుంబాలకు రాఘవేంద్రరెడ్డి పరామర్శ



**మంత్రాలయం, జనవరి 22, ప్రభాతవార్త:** కర్ణాటకలో జరిగిన ఘోరరోడ్డు ప్రమాదంలో మృతిచెందిన మంత్రాలయం వారి కుటుంబాలను మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ రాఘవేంద్రరెడ్డి బుధవారం పరామరి ్శంచారు. సంస్కృత పాఠశాల విద్యార్థి కృష్ణాచారి, జానకిల కుమారుడు విజయింద్ర, సోమన్న, కాశమ్మల కుమారుడు డ్రైవర్ శివల మృతదేహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 ఆర్థిక సహాయం చేశారు. మృతిచెందిన వారి కుటుంబాలను ప్రభుత్వం తరుపున ఆదుకుంటామని హామీ ఇచ్చారు. వీరివెంట టిడిపి సీనియర్ నాయకులు అశోక్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు వరదరాజు, ఎస్ఎంసి ఛైర్మెన్ నతానియేలు, గుడిసె రాజన్నతదితరులు ఉన్నారు.

## జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ ఫ్యాక్టరీలో అగ్ని ప్రమాదం...

**– రూ.10 కోట్ల వరకు ఆస్తినష్టం**





**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త;** ఆదోని-బసాపురం రోడ్డులో ఉన్న సంతోష్ జిన్నింగ్ అండ్ ప్రెస్సింగ్ పత్తి ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు రూ.10 కోట్ల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని ఫ్యాక్టరీ యజమాని ప్రశాంత్ తెలిపారు. సుమారు రూ.6 కోట్ల పత్తి, రూ.2 కోట్ల పత్తి బెల్లు (600 బెల్లు), సుమారు రూ.కోటి పత్తి సీడ్, మోటార్లు పూర్తిగా దగ్ధమయ్యిందని యజమాని తెలిపారు. పత్తి ఫ్యాక్టరీలో చెలరేగుతున్న మంటలను అదుపు చేయడానికి రెండు ఫైర్ ఇంజన్‌తో సిబ్బంది మంటలను అదుపు చేస్తున్నారు. పత్తిని అమ్ముకోవడానికి తీసుకొచ్చిన రైతుల రెండు బొలెరో వాహనాలు కూడా కాలిపోవడం జరిగిందన్నారు. ఈ ప్రమాదం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల జరిగిందని యజమాని ప్రశాంత్ తెలిపారు.

## ఆళ్లగడ్డ డిఎస్పీగా కొలికపూడి ప్రమోద్



**ఆళ్లగడ్డ, జనవరి 22, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నూతన డిఎస్పీగా కొలికపూడి ప్రమోద్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిఎస్పీగా పనిచేస్తున్న రవికుమార్ బదిలీపై వెళ్లడంతో కె ప్రమోద్ డిఎస్పీగా ఆళ్లగడ్డకు రావడం జరిగిందని ఆయన సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆళ్లగడ్డ పోలీస్ సబ్ డివిజన్‌పరిధిలో శాంతిభద్రతల సంరక్షణలో రాజీలేకుండా పనిచేస్తానన్నారు. అలాగే అసాంఘీక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టిసారించి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ఆగని వలసలు ఖాళీ అవుతున్న.. గ్రామాలు..!

- వలసలు వెళ్లొద్దని వేడుకున్న ఎంపిడిఓ
- ఆశించిన స్థాయిలో ఉపాధి పనులు లేవని వాపోయిన కూలీలు
- ఉపాధి పనులు నమ్ముకుంటే కుటుంబాన్ని పోషించుకోలేము..
- వలసలు ఆపేందుకు దండోర వేయించి అధికారులు అవగాహన



**పెద్దకడుబూరు, జనవరి 22, ప్రభాతవార్త** గ్రామాల్లో పనులు లేక కుటుంబాలను పోషించుకునేందుకు పొట్ట కూటి కోసం పల్లె వలసలు వెళుతున్నామని, ఆశించిన స్థాయిలో తమ గ్రామాల్లో ఉపాధి పనులు లేవని ఆ పనులను నమ్ముకుంటే తమ కుటుంబాలను పోషించుకోలేమని అందుకే దూర ప్రాంతాలకు వలస వెళుతున్నామని పలువురు కూలీలు వాపోయారు. బుధవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరు గ్రామానికి చెందిన కూలీలు వాహనాల్లో వలస వెళుతున్నారని తెలుసుకున్న ఎంపిడిఓ జయరాముడు, ఎన్ఆర్ఈజిఎస్ సిబ్బంది వలసలు వెళుతున్న వారి దగ్గరికి వెళ్లి వలసలు వెళ్లకండి పనులు కల్పిస్తామని చెప్పినా కూలీలు వినకుండ అధికారుల ముందే వలస వెళ్లారు. దీంతో చేసేదేమీ లేక ఎంపిడిఓ వెనుదిరిగారు. మండలంలో ఇప్పటికే మండలంలో పీకలబెట్ట, గవిగట్టు, బసలదొడ్డి, మేకడోన, నౌలకల్, కమ్మల దిన్నె, కల్లుకుంట, జాలవాడి, హెచ్ మురవని తదితర గ్రామాల్లో 5వేల నుండి 6వేల వరకు వ్యవసాయ కూలీలు వలస బాట పట్టినట్లు సమాచారం. దీంతో చిన్న చిన్న గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. గ్రామాల్లో తాళాలు వేసిన ఇళ్లు దర్శనమిస్తున్నాయి. సొంత గ్రామాల్లో ఉపాధి దొరకకపోవడంతో గత్యంతరం లేక తమ కుటుంబాలు పోషించేందుకు వలస పోవాల్సి వస్తుందని పలువురు కూలీలు వాపోతున్నారు. ఉపాధి పనులు గ్రామాల్లో తూతూ మంత్రంగా జరుగుతున్నాయని వాటిని నమ్ముకుంటే తాము బ్రతకలేమని పనులు ఎప్పుడు పెడతారో..ఎప్పుడు బంద్ అవుతాయో..తెలియని పరిస్థితి ఉందని మరికొంతమంది ఉపాధి కూలీలు వాపోయారు. కుటుంబమంతా ఒకచోటుకు వలస పోతే కొంత డబ్బు తెచ్చుకుంటామన్నారు. ఉపాధి పనులకు సంబంధించి కూలీలకు ఇస్తున్న వేతనాలను పెంచి పనులను నిరంతరంగా కొనసాగిస్తే కొంతవరకు వలసలు అరికట్టవచ్చని ఆయా గ్రామాల పెద్దలు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నతాధికారులు అన్ని గ్రామాల్లో పకడ్బందీగా ఉపాధి పనులు జరిగేలా చర్యలు తీసుకుని కూలీలకు ఇస్తున్న వేతనాలను రూ.300ల నుంచి రూ.500లకు పెంచి పనులు కల్పిస్తే వలసలు నివారించవచ్చని పలువురు వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.

## వార్త నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి22, ప్రభాతవార్త:** వార్త 2025 నూతన సంవత ్సర క్యాలెండర్‌ను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర ్పంచ్ బీసీ రాజారెడ్డి, వార్త విలేకరి జి.వి.సుబ్బయ్య ఆధ్వర్యంలో బుధవారం బీసీ రాజారెడ్డి కార్యాలయం నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బీసీ రాజారెడ్డి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అక్రమాలను ఎలాంటి రాజీ లేకుండా వెలుగులోకి తెస్తూ అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా నిలుస్తూ నిజాలను నిర్భయంగా ప్రచురించే తెలుగు జాతీయ దినపత్రిక వార్త అని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస ్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం మరియు అధికారుల దృష్టికి తీసుకువెలుతూ వాటి పరిష్కారానికి వార్త దినపత్రిక తన వంతు కృషి చేస్తుందని ఆయన కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ అలుపెరగని పోరాటంచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాతపాడు సర్పంచ్ బెదదల మహేశ్వరరెడ్డి, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, నెహ్రూస్కూల్ ప్రిన్సిపాల్ కమల్‌తేజారెడ్డి, హోటల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సంఘం హైదర్, డీమార్ట్ గౌస్, ప్రియ గ్రాఫిక్స్ రఘు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటక మద్యాన్ని సరఫరా చేసినా అమ్మినా కఠిన చర్యలు

**– ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్**
**– కర్ణాటక మద్యం తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్**



**ఆదోనిలీగల్, జనవరి22, ప్రభాతవార్త;** కర్ణాటక మద్యాన్ని సరఫరా చేసినా అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ హెచ్చరించారు. ఆదోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని ఆదోని రైలే ్వస్టేషన్ వద్ద బోయ ఉదయ్‌కుమార్ అనే వ్యక్తి అక్రమంగా కర్ణాటక మద్యం తరలిస్తూ పట్టుబడినట్లు ఎక్సైజ్ సీఐ ఎస్.కె.జె.సైదుల్ బుధవారం తెలిపారు. సదరు వ్యక్తి వద్ద నుంచి ఎనిమిది బాక్సుల కర్ణాటక టెట్రా ప్యాకెట్ల మద్యం, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామన్నారు. ఎవరైనా అక్రమంగా కర్ణాటక మద్యాన్ని తరలించినా, విక్రయించినా అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## నేరాల నియంత్రణలో నంద్యాల జిల్లా పనితీరు బేష్



**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి** నేరాల నియంత్రణలో నంద్యాల జిల్లా పోలీసుల పనితీరు చాలా బేస్ ఉందని రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు కితాబు ఇచ్చారు. వార్షిక తనికీలో బాగంగా రాష్ట్ర పోలీసు బాస్ నంద్యాల జిల్లాకు బుదవారము మధ్యహ్నము చేరుకున్నారు. ఈయనకు జిల్లా యస్పి అదిరాజ్‌సింగ్, డిఐజి కోయప్రవీణ్‌కుమారు, ఎయస్పి జావలిలు పుష్పగుచ్ఛము ఇచ్చి స్వాగతము పలికారు అనంతరము పోలీసు బాస్ గౌరవ వందనము స్వీకరించారు. అనంతరము యస్పి కాన్ఫరెన్సు హాల్లో జిల్లా పోలీసులతో సమీక్ష నిర్వహించారు. ఈసందర్భముగా అయన విలేకర్లతో మాట్లాడుతూ నంద్యాల జిల్లా ఇక్కడి యస్పి ఇతర అదికారులు తీసుకుంటున్న చర్యల వల్ల నేరాల నియంత్రణ చాలా బేష్‌గా ఉందని కితాబు ఇచ్చారు. మున్ముందు మరింతగా ఇదే స్పూర్థితో పని చేయాలన్నారు. జిల్లా శాంతి భద్రతల పనితీరు డిజిపి వివరిస్తు ఇక్కడ వివిద రకాల నేరాల నియంత్రణలో పోలీసు అదికారులు తీసుకున్న చర్యలుసత్ఫలితాలను ఇస్తున్నాయని అబినందించారు. రాష్ట్ర వ్యాప్తంగా కూడ నేరాల సంఖ్య తగ్గిందన్నారు. ప్రస్తుతం నేరాలు అదుపులో ఉన్నాయన్నారు. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు అసాంఘిక శక్తులను అడ్డుకునేందుకు టెక్నాలజీని ఉపయోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఇక్కడ డ్రోన్ సిసి కెమెరాలు వాడుతున్నారని చెప్పారు. క్రైమ్ డిటెక్షన్ సిసి పుటేజ్ అదారాలు చాలా కీలకపాత్ర పోషిసా ్తయని వీటి కోసం రాష్ట్రంలో 18వేల సిసి కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. రాబోయే రోజుల్లో ఇంకా లక్ష కెమెరాలను ఏర్పాటు చేసుకునే విదముగా చర్యలుతీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిజిపితో పాటు కర్నూలు రేంజ్ డిఐజి కోయప్రవీన్ జిల్లా యస్ అదిరాజ సింగ్‌రానా, అడిషనల్ యస్పి చంద్రబాబు నంద్యాల యస్‌డిపిఓ మందజావలి అల్ఫోన్స్ డియస్పి రవికుమారు, శ్రీనివాస్ ఇన్స్పెక్టర్లు యస్ఐలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతి వేడుకలు



**బనగానపల్లె, జనవరి22, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ పై వెలసిన శ్రీశ్రీశ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహస్వామి దేవస్థానం నందు బుధవారం స్వాతి వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం నుండి నవనరసింహ, నవగ్రహాలకు, పుట్టుశిలకు, నాగులకు, కృష్ణలకు, బ్రహ్మంగారికి, స్వయంభు శివలింగానికి మరియు స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు మరియు అభిషేకాలు జరిగాయని దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, నిర్మాణ కర్త, ధర్మకర్త, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రధాన అర్చకులు బాలిశెట్టి పావన నరసింహమూర్తి తెలియజేశారు. భక్తులు వివిధ ప్రాంతాల నుండి వచ్చి స్వామివారిని దర్శనం చేసుకుని స్వామి కృపకు పాత్రులయ్యారని తెలిపారు. అలాగే ప్రసాద వితరణ గావించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోవెలకుంట్ల దస్తగిరి, బనగానపల్లె సురేంద్రనాథ్‌రెడ్డి, కడప జిల్లా నుండి సుబ్బయ ్య, మునికుమార్, ప్రొద్దుటూరు నుండి శంకరయ్య, కర్నూలు జిల్లా నుండి చంద్రశేఖర్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ బోల్తా...మహిళ మృతి

**మంత్రాలయం, జనవరి 22, ప్రభాతవార్త:** స్కూటర్ బోల్తాపడి ఓమహిళ మృతి చెందిన సంఘటన బుధవారం సూగూరు గ్రామ సమీపంలో జరిగింది. వివరాల మేరకు సూగూరు గ్రామానికి చెందిన జెరుబాండి శారదమ్మ(38), తనభర్త అయిన లక్ష్మణ్ణతో కలిసి స్కూటర్‌పై తమసొంత పనినిమిత్తంకోసిగి గ్రామానికి బయలుదేరారు. అయితే మాధవరం గ్రామానికి వచ్చిన తరువాత తమవద్ద ఫోన్ లేకపోవడం గమనించి ఫోన్ తీసుకురావాలని తిరిగి తమ గ్రామానికి బయలుదేరారు. కుక్కను తప్పించబోయి స్కూటర్ బోల్తాపడింది. స్కూటర్‌తో పాటు మహిళ కిందపడింది. మహిళ తలకు బలంగా తగలడంతో మహిళను ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. మంత్రాలయం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## నారా లోకేష్ ఉప ముఖ్యమంత్రి పదవికి అర్హుడు

**–యస్ఎ గఫూర్**



**కోవెలకుంట్ల, జనవరి 22, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి తనయుడు, నందమూరి తారక రామారావు మనుమడు, మంగళగిరి ఎమ్మెయల్ఎ నారా లోకేష్ ఉపముఖ్యమంత్రి పదవికి అర్హుడని ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆపె ్షన్ సభ్యులు యస్ఎ గఫూర్ అన్నారు. బుదవారము అయన కోవెలకుంట్లలో విలేక్లతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా ఒక్క సారి మినహా ఏ నాడు మంగళగిరి తెలుగు దేశం పార్టి గెలువ లేదని అలాంటి నియోజక వర్గంలో ఒక సారి పరాజము సవి చూసిప వెనుతిరగ కుండా అక్కడ అబివృద్ధి చూపిస్తు 2024 రాష్ట్ర చరిత్రలో అదిక మోజార్టి సాదించారని చెప్పారు. అలాంటి వ్యక్తి సామాన్యమైన మంత్రి పదవితో సరిపెట్టడము మంచి కాదన్నారు. అలాగే రాష్ట్ర వ్యాప్తంగా యువగళము పేరుతో పాదయాత్ర చేసి తెలుగు దేశం పార్టి ఒక ఊపు తెచ్చాడని అయన చెప్పారు. అలాగే ఉన్నత విద్యావంతుడని అమెకారిలో చదివి రాజకీయాలో ప్రవేశించి ప్రజలకు సేవ చేయాలనే తలంపుతో మంచి అవకాశాలను వదులుకు ఇచ్చాడని చెప్పారు. గత 2014లో పాలన అనుభవము ఉందని చెప్పారు. అయన ఒక మారు ఉపముఖ ్యమంత్రి పదవి ఇవ్వాలని బిజేపి, జనసేన, తెలుగు దేశం పెద్దలను బనగానపల్లె నియోజక వర్గంతరుపున యస్ఎ గఫూర్ డిమాండు చేశారు.

# యూరియా కొరతపై జేసీ దృష్టికి..

**: రెండవ పంటకు యూరియా కొరత లేకుండా చేస్తా.: మార్క్ ఫెడ్ డైరెక్టర్ తులసిరెడ్డి.**



**నంద్యాల, జనవరి 22, ప్రభాతవార్తప్రతినిధి** నంద్యాల పార్లమెంటు పరదిలో యూరియా కొరత సమస్యను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ దృష్టికి సీనియర్ న్యాయవాది, మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డీ తులసిరెడ్డి కోరారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జేసీ నీ కలిసి యూరియా సమస్య, వేరు శనగ రైతుల సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. జాయింట్ కలెక్టర్ విష్ణు చరణ్ యూరియా, వేరు శనగ రైతుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల, గోస్పాడు, మహానంది, బండి ఆత్మకూరు, ఆళ్లగడ్డ, బనగానపల్లి, గడివేముల తదితర ప్రాంతాల్లో యూరియా కొరత అధికంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం లో నేటికీ ఇబ్బందులు లేకపోవడం, సకాలంలో వర్షాలు పడటంతో రైతుల కళ్ళలో ఆనందం కనిపిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయంలో వర్షాలు పడకపోవడంతో ఒక ఏడాది రైతులు పంటలు వేసుకోలేని పరిస్థితి ఎదురైందని అన్నారు. ఈ ఏడాది నీళ్లు పుష్కలంగా ఉండడంతో రైతన్నలు రెండవ పంటకు సిద్ధం అయ్యారని అన్నారు. రైతులు అధిక సంఖ్యలో రెండవ పంటకు సిద్ధం కావడంతో తగినంత యూరియా లేక ఇబ్బందులు పడుతుండడంతో జేసీ దృష్టికి తీసుకొని వెళ్లడంతో సానుకూలంగా స్పందించారన్నారు. కృష్ణ పట్నం లో 9 వేల టన్నుల యూరియా ఉండడంతో వ్యవసాయ అధికారులతో మాట్లాడి యూరియా ఇక్కడికి తెప్పించేందుకు ఒకే చెప్పారన్నారు. ప్రతి గ్రామంలో రైతులు యూరియా, డి.ఏ. పి కోసం ఇబ్బందులు పడకుండా ముందస్తుగానే యూరియా అధిక మొత్తంలో వచ్చేందుకు కృషిచేస్తున్నానని అన్నారు. కె. సి. కెనాల్, తెలుగు గంగ, బోర్ల క్రింద పంటలు సాగుచేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతరం మార్క్ ఫెడ్ కార్యాలయం కు వెళ్లి అధికారి హరినాథ్ రెడ్డి తో మాట్లాడి రైతులకు యూరియా సమస్య లేకుండా ప్రతి గ్రామంలో రైతులకు యూరియా అందరికీ చేరే విధంగా చూడాలన్నారు. ఆయన వెంట రైతులు భూపాల్ రెడ్డి, గోవిందా రెడ్డి, సత్యం రెడ్డి, ఫరూఖ్, షఫీ ఉల్లా, మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.